Bhavani Publication Trust

https://prajatheerpudaily.com

# ప్రజాతీర్పు

The people's Vcrdict

తెలుగు జాతీయ దినపత్రిక

కావలెను

ప్రజాతీర్పు
The people's Vcrdict
తెలుగు జాతీయ దినపత్రిక
The Largest Circulated Telugu Fortnightly

సామాజిక, రాజకీయాలపై అవగాహన ఉన్న ఉత్సహవంతులైన యువకులు జర్నలిస్టులుగా ఎదిగే గొప్ప సదావకాశం..

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల గుర్తింపు పొందిన ప్రజాతీర్పు దినపత్రికలో తెలంగాణలోని అన్ని జిల్లాల్లో పని చేయడానికి స్టాఫ్ రిపోర్టర్లు, కంట్రిబ్యూటర్లు, అడ్వర్టయిజ్‌మెంట్ మేనేజర్లు, సర్కూలేషన్ ఇన్‌చార్జిలు కావలెను

వెంటనే కావలెను
• బ్యూరో ఇన్‌చార్జిలు • స్టాఫ్ రిపోర్టర్లు
ఆర్సి ఇన్‌చార్జిలు • మండల రిపోర్టర్లు

అనుభవం ఉన్న వారికి మొదటి ప్రాధాన్యత ఇవ్వబడును
ఆసక్తి ఉన్న వారు మీ పూర్తి బయోడేటా ఈ వాట్సాప్ నంబర్‌కు పంపగలరు
8309979541, 9885353018, 9494659622

సంపుటి : 26 | సంచిక : 344 | హైదరాబాద్ | శనివారం 31 అక్టోబరు 2026 | పేజీలు : 8 | వెల : రూ. 1/-

Cerculated From : KARIMNGAR, HYDERABAD, WARAGAL, RANGAREDDY, MAHABOOBNAGAR, THIRUPATI, GUNTUR, KURNOOL, ANATAPUR, VISAKAPATNAM, CHENNAI, BANGALOOR

TELANGANA RISING
CURE - PURE - RARE

# కలిసి ఎదుగుదాం



INVEST TELANGANA GLOBAL SUMMIT 2026

7 | 8 | 9 డిసెంబర్ 2026

భారత్ ఫ్యూచర్ సిటీ, హైదరాబాద్

తెలంగాణ ప్రభుత్వ ప్రతిష్టాత్మక కార్యక్రమమైన ఇన్వెస్ట్ తెలంగాణ గ్లోబల్ సమ్మిట్ 2026 ఈసారి మరింత భారీ స్థాయిలో నిర్వహించబడుతోంది. ఈ సదస్సు ద్వారా ప్రపంచవ్యాప్తంగా ఉన్న పరిశ్రమల ప్రముఖులు, పెట్టుబడిదారులు, ఆవిష్కర్తలు, విధాన నిర్ణేతలు ఒకే వేదిక పైకి రానున్నారు.

ఈ సమ్మిట్ రక్ష ఎక్స్‌పో (Raksha Expo), క్లైమేట్ చేంజ్ కాన్‌క్లేవ్ ఇండియాజాయ్ (IndiaJoy), స్టార్టప్ షోకేస్, ప్రొడక్ట్ ఎగ్జిబిషన్లు, పాలసీ కాన్క్లేవ్, ఫైర్‌సైడ్ సెషన్లు మరియు తెలంగాణ సంస్కృతి, వారసత్వం మరియు వంటకాలకు సంబంధించిన కార్యక్రమాలను ఒకే గొడుగు కిందకు తెస్తుంది.

RAKSHA EXPO 2026
CLIMATE CHANGE CONCLAVE
indiajoy 2026
START UP SHOWCASE

Product Exhibitions
Policy Conclave
Fireside Sessions
Telangana Culture, Heritage and Food

invest.telangana.gov.in

జారీ చేసినవారు: సమాచార, పౌర సంబంధాల శాఖ, తెలంగాణ ప్రభుత్వం.

Bhavani Publication Trust

https://prajatheerpudaily.com

# ప్రజాతీర్పు

The people's Vcrdict

తెలుగు జాతీయ దినపత్రిక

కావలెను

ప్రజాతీర్పు

The people's Vcrdict

తెలుగు జాతీయ దినపత్రిక

The Largest Circulated Telugu Fortnightly

సామాజిక, రాజకీయాలపై అవగాహన ఉన్న ఉత్సాహవంతులైన యువకులు జర్నలిస్టులుగా ఎదిగే గొప్ప సదావకాశం..

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల గుర్తింపు పొందిన ప్రజాతీర్పు దినపత్రికలో తెలంగాణలోని అన్ని జిల్లాల్లో పని చేయడానికి స్టాఫ్ రిపోర్టర్లు, కంట్రిబ్యూటర్లు, అడ్వర్టయిజ్‌మెంట్ మేనేజర్లు, సర్కూలేషన్ ఇన్‌చార్జిలు కావలెను

వెంటనే కావలెను

• బ్యూరో ఇన్‌చార్జిలు • స్టాఫ్ రిపోర్టర్లు
ఆర్సీ ఇన్‌చార్జిలు • మండల రిపోర్టర్లు

అనుభవం ఉన్న వారికి మొదటి ప్రాధాన్యత ఇవ్వబడును
ఆసక్తి ఉన్న వారు మీ పూర్తి బయోడేటా ఈ వాట్సాప్ నంబర్‌కు పంపగలరు
8309979541, 9885353018, 9494659622

సంపుటి : 26 | సంచిక : 344 | హైదరాబాద్ | శనివారం 31 అక్టోబరు 2026 | పేజీలు : 8 | వెల : రూ. 1/-

Cerculated From : KARIMNGAR, HYDERABAD, WARAGAL, RANGAREDDY, MAHABOOBNAGAR, THIRUPATI, GUNTUR, KURNOOL, ANATAPUR, VISAKAPATNAM, CHENNAI, BANGALOOR



### రైతుల ఖాతాల్లోకి

## 'పీఎం కిసాన్' నిధులు

- 24వ విడత కింద రూ. 18,690 కోట్లు విడుదల
- ఒక్కో అన్నదాత అకౌంట్‌లో రూ. 2వేలు జమ
- దేశవ్యాప్తంగా 9.34 కోట్ల మందికి లబ్ధి
- దేశానికి కష్టమొస్తే ప్రతిపక్షాలకు సంబురమని ఆగ్రహం
- ఎవరేమన్నా చివరిశ్వాస దాకా ప్రజల కోసమే పనిచేస్తానని వెల్లడి

భిల్డి, అక్టోబర్ 30: దేశవ్యాప్తంగా రైతుల ఖాతాల్లోకి 'పీఎం కిసాన్' స్కీమ్ నిధులను ప్రధాని నరేంద్ర మోదీ విడుదల చేశారు. 24వ విడత కింద రూ. 18,690 కోట్లు రిలీజ్ చేశారు. ఒక్కో రైతు అకౌంట్‌లో రూ. 2వేలు జమ చేశారు. శుక్రవారం గుజరాత్‌లోని బనస్కాంత జిల్లా భిల్డిలో ఏర్పాటు చేసిన సభా వేదిక నుంచి ఆయన నిధులను విడుదల చేశారు. 9.34 కోట్ల మంది చిన్న, సన్నకారు రైతులకు ఈ పథకం కింద ప్రయోజనం

-3వ పేజీలో



## జీఎస్ఎల్వీ ఎఫ్-18 సక్సెస్

- కక్షలోకి ఎన్‌వీఎస్ ఉపగ్రహం
- నావిక్ సేవలకు ఊతం
- హర్షం వ్యక్తం చేసిన ఇస్రో చైర్మన్ నారాయణన్
- 13 ఏళ్లపాటు సేవలందించనున్న ఉపగ్రహం

శ్రీహరికోట, అక్టోబర్ 30 : భారత అంతరిక్ష సంస్థ ఇస్రోమరో కీలక ప్రయోగంలో విజయధ్వంకా మోగించింది. జీఎస్ఎల్‌వీఎఫ్-18 రాకెట్ ద్వారా ఎన్‌వీఎస్ ఉపగ్రహాన్ని జియోసింక్రోనస్ ఆర్బిట్‌లోకి విజయవంతంగా ప్రవేశపెట్టింది. తాజా వార్తలు సేవ శుక్రవారం ఆంధ్రప్రదేశ్‌లోని శ్రీహరికోటలోని సతీశ్ ధావన్ స్పేస్ సెంటర్‌లోని రెండో ప్రయోగ కేంద్రం నుంచి రాత్రి 11.51 గంటలకు విజయవంతంగా అంతరిక్షంలోకి ప్రవేశపెట్టింది. ఈ ఉపగ్రహంలోని నావిగేషన్ వ్యవస్థ నావిక్ 13 ఏళ్లపాటు నిరంతరాయ

-3వ పేజీలో

# కాంగ్రెస్‌కు కర్ణాటక షాక్..!








- రేవంత్‌కు ఓటమి తప్పదా?
- అక్కడి హామీలే ఇక్కడ..
- అమలు ఊసేత్తని ప్రభుత్వం
- పథకాల అమలులో నిర్లక్ష్యం
- అంతర్మథనంలో కాంగ్రెస్ నేతలు
- విపక్షాలకు ఊతం ఇచ్చిన పొరుగురాష్ట్రం ఫలితాలు

**కర్ణాటక అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ విజయం తెలంగాణ కాంగ్రెస్ విజయానికి బూస్టింగ్‌గా పని చేసింది. అక్కడి విజయాన్ని, అక్కడ ఇచ్చిన హామీల తరహాలోనే ఇక్కడా హామీలు ఇచ్చి సీఎం అండ్ కో అధికారంలోకి వచ్చింది. గిర్రున మూడేళ్లు తిరిగితే కర్ణాటకలో కాంగ్రెస్ చతికిల పడింది. అక్కడ జరిగిన ఎమ్మెల్సీ ఎన్నికల్లో కాంగ్రెస్ చతికిల పడింది.**

(ప్రజాతీర్పు ప్రతినిధి, హైదరాబాద్)

నాలుగు ఎమ్మెల్సీ స్థానాలకు ఎన్నికలు జరగగా, అధికారంలో ఉన్న కాంగ్రెస్ ఒక్కస్థానంలోనూ విజయం సాధించలేకపోయింది. ఈ ఫలితం తెలంగాణ కాంగ్రెస్‌పై ఎఫెక్ట్ చూపనుందా? వచ్చే ఎమ్మెల్సీ ఎన్నికలతో పాటు రెండేళ్ల తర్వాత జరిగే అసెంబ్లీ ఎన్నికల్లో ఇక్కడి కాంగ్రెస్ కూడా అలాంటి ఫలితాలే చవి చూడాల్సి వస్తుందా అన్న భయం వెంటాడుతోంది. దీంతో కాంగ్రెస్ నేతలు అంతర్మథనంలో పడ్డారు. కష్టా ల్లో కాంగ్రెస్ తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారం లోకి వచ్చి మూడేళ్లు పూర్తవుతున్న నేపథ్యంలో ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీల అమలు, సంక్షేమ పథకాల కొనసాగింపు, అభివృద్ధి పనులు, ప్రజా సమస్యల పరిష్కారం వంటి విషయాల్లో పట్టింపు లేకుండా వ్యవహరిస్తోందన్న అభిప్రాయం వ్యక్తమవుతోంది. ఆరు గ్యారెంటీలు అని ఊదరగొట్టిన కాంగ్రెస్‌ను పల్లెలు ప్రశ్నిస్తున్నాయి. పథకాల అమలులో జాప్యం ఉందని, అర్హులందరికీ ప్రయోజనాలు అందడం లేదని అంటున్నారు. వచ్చే ఎన్నికల్లో ఇవి కాంగ్రెస్ ఫలితంపై ప్రభావం చూపనున్నాయి. రైతు భరోసా, రుణమాఫీ, పంటలకు గిట్టుబాటు ధర వంటి అంశాలు గ్రామీణ ప్రాంతాల్లో చర్చకు వస్తున్నాయి. పథకాల అర్హతలు, నిధుల విడుదల, సాగు ఖర్చులు, పంటల విక్రయ సమస్యలపై రైతులు ఎదుర్కొంటున్న ఇబ్బందులు రాజకీయంగా ప్రభావం చూపే అవకాశముంది. వ్యవసాయ రంగానికి ఇచ్చిన హామీలు క్షేత్రస్థాయిలో ఎంతవరకు అమలవుతున్నాయన్నది రైతుల మద్దతును అంచనా వేయడంలో ముఖ్యమైన అంశం కానుంది.

### నిరుద్యోగుల్లో అసంతృప్తి..

ప్రభుత్వ ఉద్యోగాల కోసం ఎదురుచూస్తున్న యువతలో నియామక ప్రక్రియలు, ఖాళీల భర్తీ, నోటిఫికేషన్ల విడుదలపై ఆసక్తి నెలకొంది. ఉద్యోగాల భర్తీ విషయంలో జాప్యం జరుగుతోందని నిరుద్యోగులు, ప్రతిపక్షాలు విమర్శిస్తున్నాయి. పోలీస్ కానిస్టేబుల్ నియామక ప్రక్రియలోనూ తమకు అన్యాయం జరిగిందని కొందరు అభ్యర్థులు అభ్యంతరాలు వ్యక్తం చేస్తున్నారు. ఈ ఆరోపణలపై సంబంధిత అధికారులు స్పష్టత ఇవ్వడం, అభ్యర్థుల సందేహాలను పరిష్కరించడం అవసరమనే అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి.

### ప్రతిపక్షాలకు ఉత్సాహం..

కర్ణాటకలో బీజేపీ-జేడీఎస్ కూటమి సాధించిన విజయం, కాంగ్రెస్‌కు ఎదురైన పరాజయం తెలంగాణలోని ప్రతిపక్షాలకు కొత్త ఉత్సాహాన్ని ఇచ్చే అవకాశం ఉంది. అయితే హామీల అమలుపై ప్రజల్లో ఉన్న అభిప్రాయం, రైతులు-నిరుద్యోగుల సమస్యల పరిష్కారం, ప్రభుత్వ నిర్ణయాలపై ప్రజల స్పందన, పార్టీ శ్రేణుల సమన్వయం వంటి అంశాలను కాంగ్రెస్ ముఖ్యంగా సీఎం రేవంత్‌రెడ్డి పట్టించుకోవడం లేదన్న ఆరోపణలు ఉన్నాయి. తెలంగాణలోనూ కర్ణాటక ఫలితాలు పునరావృతమవుతాయా? లేక కాంగ్రెస్ తన పట్టును నిలబెట్టుకుంటుందా? అన్న ప్రశ్నకు సమాధానం రాబోయే ఎన్నికల ఫలితాలే చెప్పనున్నాయి.

# పీఆర్సీ లేక మూడేండ్లు.. డీఏలు రాక రెండేండ్లు!

- ఉద్యోగులను వంచిస్తున్న కాంగ్రెస్
- నాలుగు డీఏలు బాకీ పడ్డ సర్కార్
- మండిపడుతున్న ఏఐపీటీఎఫ్, పీటీ ఎటీజీ సంఘాల నేతలు

ప్రజాతీర్పు ప్రతినిధి : కరీంనగర్ అక్టోబర్ 30

ఉద్యోగులు, పెన్షనర్లకు ఆరు నెలలకోసారి ఇవ్వాల్సిన కరువుభత్యం విడుదలలో కాంగ్రెస్ సర్కార్ తీవ్ర జాప్యం చేస్తున్నది. ఉద్యోగులను నయవంచనకు గురిచేస్తున్నది. ఒకవైపు కేంద్ర ప్రభుత్వం డీఏ పెంచుతున్నది. ఠంచన్‌గా కరువుభత్యాన్ని విడుదల చేస్తున్నది. కానీ రాష్ట్రంలో మాత్రం పెండింగ్ డీఏలు పెరుగుతున్నాయి. కేంద్ర



ప్రభుత్వ ఉద్యోగులు, పెన్షనర్లకు తాజాగా కేంద్రం మూడు శాతం డీఏను ప్రకటించింది. ఇది 2026 జూలై మాసంలో చెల్లించాల్సిన డీఏ. అంటే కేంద్రం చెల్లించాల్సిన డీఏలు ఒక్కటి కూడా పెండింగ్‌లో లేవు. రాష్ట్రంలో మాత్రం నాలుగు డీఏలు పెండింగ్‌లో ఉన్నాయి. రాష్ట్రంలో 3.6 లక్షల మంది మంది రెగ్యులర్ ప్రభుత్వ ఉద్యోగులు, మరో 2.9 లక్షల మంది పెన్షనర్లు ఉన్నారు. వీరికి ప్రతి ఆరు నెలలకు ఒకసారి కరువు భత్యం (డీఏ) విడుదల చేయాలి. ఐదేండ్లకోసారి కొత్త పీఆర్సీ ప్రకటించాలి. తెలంగాణ మొదటి పీఆర్సీ గడువు 2023లో ముగిసింది. 2023 జూలై 1 నుంచి కొత్త పీఆర్సీని వర్తింపజేయాల్సి ఉన్నది. పీఆర్సీ కమిటీ నివేదికను సిద్ధంచేసినా

-3వ పేజీలో

# ఓటుకు పట్టభద్రులు దూరం?

- మందకొడిగా నమోదు ప్రక్రియ
- అంతంత మాత్రంగానే దరఖాస్తులు
- గడువు 8 రోజులే.. వచ్చినవి 69శాతమే
- 58వేల దరఖాస్తులకే ఆమోదం
- ఇంకా 6.10 లక్షలకుపైగా పెండింగ్

(ప్రజాతీర్పు ప్రతినిధి, రంగారెడ్డి జిల్లా)



గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఓటరు నమోదు, ఆమోదం మందకొడిగా సాగుతుంది. ఓటరు నమోదుకు పట్టభద్రులు ఉత్సాహం చూపకపోగా, వచ్చిన దరఖాస్తు లను పరిశీలించే ప్రక్రియలోనూ తీవ్ర జాప్యం జరుగుతున్నది. వచ్చే నెల 6 వరకే అంటే ఇంకా ఎనిమిది రోజులే గడువు ఉండగా స్వల్ప వ్యవధిలో లక్షల ఆప్లికేషన్లను ఎలా పరిష్కరిస్తారన్నది ప్రశ్నార్థకంగా మారింది. రెండు నియోజకవర్గాల్లో (వరంగల్-ఖమ్మం-నల్లగొండ, మహబూబ్‌నగర్- రంగారెడ్డి-హైదరాబాద్,) 6,71,642 దరఖాస్తులే అందాయి. వీటిలో ఆమోదించినవి 58,587 మాత్రమే. తిరస్కరించినవి 3,053. ఇంకా 6,10,052 పెండింగ్‌లోనే ఉన్నాయి. అంటే వచ్చిన దరఖాస్తుల్లో సుమారు 91 శాతం ఇంకా తుది నిర్ణయానికి నోచుకోలేదు. ముఖ్యంగా ఫారం-18 దరఖాస్తుల పరిష్కారం ఆందోళనకరంగా మారింది. మరి దరఖాస్తుల స్వీకరణతోనే సరిపెడతారా? అర్హులకు సకాలంలో ఓటు హక్కు కల్పిస్తారా? లేదా అని సందేహాలు వ్యక్తమవు తున్నాయి. పెండింగ్ దరఖాస్తుల్లో అత్యధికం బీఎల్వో స్థాయిలోనే ఉన్నాయి. ఈ స్థాయిలో 4,55,592 దరఖాస్తులు నిలిచిపోయాయి. ఏఈఆర్వో స్థాయిలో 29,262, ఈఆర్వో స్థాయిలో 62,734 పెండింగ్లో ఉన్నాయి. మరో 62,464 దరఖాస్తులు ఇంకా ప్రాసెస్ చేయని జాబితాలో ఉన్నాయి. క్షేత్రస్థాయి పరిశీలన నుంచి పైస్థాయి నిర్ణయాల వరకు ప్రక్రియ వేగవంతం కావాల్సిన అవసరం ఉన్నది.వరంగల్-ఖమ్మం-నల్లగొండ నియోజక వర్గంలో 3,71,287 దరఖాస్తులు

-3వ పేజీలో

# మియాపూర్ భూములను కాపాడింది మేమే..

**అమ్ముకోవాలని చూస్తున్నది కాంగ్రెస్సే : హరీశ్‌రావు**

- 550 ఎకరాల భూముల పరిరక్షణకు బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలోనే న్యాయపోరాటం
- 2015 ఏప్రిల్ 7 నుంచే సుప్రీంకోర్టులో సీనియర్ న్యాయవాది సీఎస్.వైద్యనాథన్ వాదనలు
- ట్రినిటీ ఇన్‌ఫ్రావెంచర్స్ కేసులో 2023 జూన్ 15న రాష్ట్ర ప్రభుత్వానికి అనుకూలంగా తీర్పు

హైదరాబాద్, అక్టోబరు 30 (ప్రజాతీర్పు)



మియాపూర్‌లోని 550 ఎకరాల విలువైన ప్రభుత్వ భూములను కాపాడింది గత బీఆర్ఎస్ ప్రభుత్వమేనని, ఇప్పుడు వాటిని విక్రయించేందుకు ప్రయ త్నిస్తున్నది కాంగ్రెస్ ప్రభుత్వమని బీఆర్ఎస్ శాసనసభాపక్ష ఉపనేత హరీశ్‌రావు ఆరోపించారు. సుప్రీంకోర్టులో భూముల వివా దానికి సంబంధించిన కేసుల విచారణ, న్యాయవాదుల నియామకం, తీర్పులకు సంబంధించిన రికార్డులను ప్రస్తావిస్తూ

-3వ పేజీలో

# ఎన్నాళ్లో వేచిన 'వర్షం'..!

**తడిసి ముద్దయిన రాజధాని**

**మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కీసరలో 11.1 సెం.మీ.**

**పలు జిల్లాల్లోనూ వర్షాలు**

**నవంబరు 3 వరకు ఓ మోస్తరు వానలు**

**జలమయమైన హైదరాబాద్ బొటానికల్ గార్డెన్ రోడ్డు**



హైదరాబాద్: ఎల్‌నినో ప్రభావంతో వేడిమికి అల్లాడుతున్న వేళ.. శుక్రవారం రాష్ట్రంలోని పలు ప్రాంతాల్లో కురిసిన వర్షాలు వాతావరణాన్ని చల్లబరిచాయి. ప్రధానంగా హైదరాబాద్‌లోని అనేక ప్రాంతాల్లో భారీ వర్షాలు కురిశాయి. దాదాపు నెలన్నర రోజులుగా వర్షాల్లేక.. ఉష్ణోగ్రతలతో ప్రజలు అల్లాడుతున్నారు. ఇలాంటి తరుణంలో వర్షాలు పడటంతో కొంత ఊపిరి పీల్చుకున్నారు. రాష్ట్రంలోనే అత్యధికంగా మేడ్చల్ మల్కాజిగిరి జిల్లాలోని కీసరలో 11.1 సెం.మీ. వర్షం కురిసింది. నల్గొండ జిల్లా నార్కట్‌పల్లి, యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండల్లో 8.9 సెం.మీ. చొప్పున, బీబీ నగర్‌లో 8.3, బహదూర్‌పుర, జూపార్క్ ప్రాంతాల్లో 8.2 చొప్పున, యాదాద్రి భువనగిరి జిల్లా రామన్నపేట మండలం ఎల్లంకిలో 7.4, మాదాపూర్, శేరిలింగంపల్లిలలో 7.3 చొప్పున, నల్గొండ జిల్లా చిట్యాల మండలంలో 6.9, యాదాద్రి భువనగిరి జిల్లా పోచంపల్లిలో 6.8, హైదరాబాద్ జిల్లా షేక్‌పేటలో 6.6 సెం.మీ. చొప్పున వర్షపాతం నమోదయింది.

### ఏరుల్లా రహదారులు..

హైదరాబాద్‌లో భారీ వర్షం కురవడంతో ఒక్కసారిగా రహదారులు ఏరుల్లా మారాయి. మాదాపూర్, కూకట్‌పల్లి, ఖైరతాబాద్, చార్మినార్, ఆసిఫ్‌నగర్, మేడిపల్లి, నాంపల్లి, ఫుట్‌కేసర్, బహదూర్‌పుర, ఉప్పల్, కాప్రా, ఇబ్రహీంపట్నం, సరూర్‌నగర్, జూపార్క్ తదితర ప్రాంతాల్లో కుండపోత కురిసింది. ప్రధాన రహదారుల్లో మోకాలి లోతు వరద ప్రవాహించింది. ద్విచక్ర వాహనదారులు అవస్థలు పడ్డారు. పలుచోట్ల పార్కింగ్ చేసిన వాహనాలు కొట్టుకుపోయాయి. ఐటీ కారిడార్‌ను వాన ముంచెత్తింది. కిలోమీటర్ల మేర వాహనాలు బారులు తీరాయి. సాయంత్రం 5 నుంచి రాత్రి 10 గంటల వరకు రాకపోకలకు అంతరాయం ఏర్పడింది. హైటెక్‌సిటీ సమీపంలో ఫుడ్ డెలివరీ బాయ్ ఘంటసాల అర్జున్‌కుమార్ విఠల్‌రావునగర్ నుంచి నెక్టార్ గార్డెన్ వైపు బైక్‌పై వెళ్తూ ప్రమాదవశాత్తు వరద నాలాలో చిక్కుకున్నారు. పోలీసులు, హైడ్రా సిబ్బంది, ఎన్డీఆర్ఎఫ్ సంయుక్తంగా ఆయనను రక్షించినట్లు మాదాపూర్ ఇన్‌స్పెక్టర్ సుబ్బారావు తెలిపారు. హైడ్రా కమిషనర్ రంగనాథ్ మాదాపూర్‌లో పర్యటించి రోడ్లపై వరద నీటి దారి మళ్లింపు పనులను పరిశీలించారు. భారీ వర్షం వల్ల ప్రజలకు ఇబ్బందులు ఎదురైనప్పటికీ.. కరవు పరిస్థితుల్లో వచ్చిన వానతో నగరవాసులు ఊపిరి పీల్చుకున్నారు.

### నేటి నుంచి పలు జిల్లాల్లో వానలు..!

ఇటీవల బంగాళాఖాతంలో ఏర్పడిన అర్నబ్ తుపాను వెళ్లిపోయినప్పటికీ దానికి సంబంధించిన అవశేషంతో ఏర్పడిన అల్పపీడన ప్రాంతం ఛత్తీస్‌గఢ్ నుంచి తూర్పు మధ్యప్రదేశ్ వరకు కొనసాగుతోంది. దక్షిణ అండమాన్ సముద్రంలో ఏర్పడిన అల్పపీడనం రాబోయే రెండు రోజుల్లో ఆంధ్రప్రదేశ్ తీరం వైపు కదిలే అవకాశాలున్నాయి. దీని ప్రభావంతో రాష్ట్రంలోని పలు జిల్లాల్లో శని, ఆది, సోమ, మంగళ వారాల్లో (నవంబరు 3 వరకు) ఓ మోస్తరు వర్షాలు కురిసే అవకాశాలున్నట్లు వాతావరణశాఖ తెలిపింది.

# మియాపూర్ భూములను కాపాడింది మేమే..

(మొదటి పేజీ తరువాయి)

ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి వ్యాఖ్యలను తప్పుబట్టారు. మియాపూర్ భూవివాదం 2003లోనే ప్రత్యేక అనుమతి పిటిషన్ రూపంలో సుప్రీంకోర్టుకు చేరిందని, 2013లో సివిల్ అప్పీళ్లుగా విచారణకు వచ్చిందని వివరించారు. రాష్ట్రం ఏర్పడిన తర్వాత ఈ భూములు చేజారకుండా అప్పటి ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రత్యేక శ్రద్ధ తీసుకున్నారన్నారు. 2015 ఏప్రిల్ 7న సుప్రీంకోర్టులో జరిగిన విచారణకు సంబంధించిన రికార్డుల్లోనూ సీనియర్ న్యాయ వాది సీఎస్. వైద్యనాథన్ పేరు ఉందని గుర్తుచేశారు. 2015 నుంచి 2023 వరకు దాదాపు ఎనిమిదేళ్లపాటు బీఆర్ఎస్ ప్రభు త్వం న్యాయపోరాటం సాగించిందని తెలిపారు. ఈ మేరకు సుప్రీంకోర్టు రికార్డులను ఉటంకిస్తూ శుక్రవారం హరీశ్‌రావు ఒక ప్రకటన విడుదల చేశారు.మియాపూర్ భూములకు సంబంధించిన సుప్రీంకోర్టు తీర్పులో 2023 జూన్ 15న వెలువడిన ట్రినిటీ ఇన్‌ఫ్రావెంచర్స్ లిమిటెడ్ వర్సెస్ ఎంఎస్.మూర్తి కేసు తీర్పును ప్రస్తా వించారని హరీశ్‌రావు తెలిపారు. 2023 ఎస్‌సీసీ ఆన్‌లైన్ 738గా నమోదైన ఈ తీర్పు లోని 93వ పేరాలో పేర్కొన్న చట్టపరమైన అంశాలను మియాపూర్ కేసులోనూ సుప్రీంకోర్టు ప్రస్తావించిందని వివరించారు. ఆ కేసులో తెలంగాణ ప్రభుత్వం తరఫున సీఎస్.వైద్యనాథన్ వాదించారని, సంబంధిత న్యాయస్థాన రికార్డుల్లో ఈ విషయం స్పష్టంగా ఉందన్నారు. మియాపూర్ కేసుకు సంబంధించిన 2015, 2023 నాటి విచారణ రికార్డుల్లోనూ ఆయన పేరు ఉన్న విష యాన్ని ప్రస్తావించారు. అప్పటి ప్రభుత్వం సమర్పించిన పిటిషన్లు, అఫిడవిట్లు, ఆధారాలు భూముల పరిరక్షణకు దోహద పడ్డాయని చెప్పారు. ఈ నేపథ్యంలో తాజా తీర్పు ఘనతను అప్పటి బీఆర్ఎస్ ప్రభుత్వానికి దక్కకుండా చేయాలనే ఉద్దేశంతో ముఖ్యమంత్రి వ్యాఖ్యలు చేస్తున్నారని విమర్శించారు.మియాపూర్‌లోని 550 ఎకరాల భూముల విలువ రూ.60 వేల కోట్లకు పైగా ఉంటుందని ముఖ్యమంత్రే ప్రకటించారని హరీశ్ రావు గుర్తుచేశారు. ఇంతటి విలువైన ప్రభుత్వ ఆస్తులను ప్రజల భవిష్యత్ అవస రాలకు వినియోగించాల్సింది పోయి విక్ర యించాలని చూస్తున్నారని ఆరోపించారు. భూముల పరిరక్షణకు గత ప్రభుత్వం చేసిన కృషిని విస్మరించి, తామే సాధించిన విజ యంగా కాంగ్రెస్ ప్రభుత్వం ప్రచారం చేసు కోవడం విడ్డూరంగా ఉందన్నారు. మీడియా సమావేశాలు పెట్టి గత ప్రభుత్వంపై ఆరోపణలు చేసినంత మాత్రాన వాస్తవాలు మారవని వ్యాఖ్యానించారు. సుప్రీంకోర్టు తీర్పులు, విచారణ రికార్డులు ప్రజలకు అందుబాటులో ఉన్నాయని, వాటిని పరిశీలిస్తే భూముల పరిరక్షణలో గత ప్రభుత్వ పాత్ర స్పష్టమవుతుందని పేర్కొన్నారు.

# రైతుల ఖాతాల్లోకి 'పీఎం కిసాన్' నిధులు

(మొదటి పేజీ తరువాయి)

చేకూరుతున్నదని వివరించారు.పెట్టు బడి సాయం కింద ఒక్కో రైతుకు రూ. 2వేల చొప్పున ఏటా మూడు విడతల్లో రూ. 6వే లు 'పీఎం కిసాన్' నిధులను కేంద్రం ఇస్తున్నది. 2019లో ప్రారంభమైన ఈ పథకం ద్వారా ఇప్పటి వరకు 4.5 లక్షల కోట్ల నిధులను రైతుల ఖాతాల్లోకి బదిలీ చేశామని ప్రధాని మోదీ వెల్లడించారు. 12ఏండ్లలో ఫసల్ బీమా యోజన కింద అన్నదాతలకు రూ. 2లక్షల కోట్లకుపైగా పరిహారం అందజేశామన్నారు. గత కాన్నేండ్లలోనే వివిధ పథకాల ద్వారా దేశవ్యాప్తంగా రైతులకు రూ. 50 లక్షల కోట్లకుపైగా ఆర్థిక ప్రయోజనం చేకూరిందని ఆయన తెలిపారు.

### దేశానికి కష్టమొస్తే ప్రతిపక్షాలకు సంబురం

ఇరాన్ యుద్ధం వల్ల అనేక దేశాలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నాయని ప్రధాని మోదీ తెలిపారు. దేశ ఇంధన భద్రతకు, ఎరువుల దిగుమతులకు కీలకమైన గల్ఫ్ ప్రాంతంలో పరిస్థితులు ఆందోళనకరంగా మారాయన్నా రు. ఎరువుల ధరలు కూడా ప్రపంచవ్యాప్తంగా పెరిగిపోయాయని, అయినా మన రై తులపై భారం పడకుండా ప్రభుత్వమే భరిస్తున్నదని ఆయన తెలిపారు. 'పశ్చిమాసియాలోని యుద్ధం వల్ల దేశంలో ఎరువులు, వంట గ్యాస్ కొరత ఏర్పడుతున్నదంటూ జనంలో కొందరు భయాందోళనలు సృష్టిస్తున్నారు.తప్పుడు ప్రచారం చేస్తూ రైతుల్లో క లవరానికి కారణమవుతూ కృత్రిమంగా క్యూలు ఏర్పడేలా చేస్తున్నారు. వంట గ్యాస్ కూడా ఉండదని మహిళలను భయపెడుతున్నారు. దేశానికి ఏదైనా కష్టం వచ్చినప్పుడు, సంక్షోభంలో ఉన్నప్పుడు ఆ కొందరు సంబురాలు చేసుకుంటారు.. సంతోషంగా ఉంటారు. ఆ కష్టాలను, సంక్షోభాన్ని రాజకీయాల కోసం వాడుకుంటారు. రైతులు, యువత, మహిళ లు ఈ దేశాభివృద్ధికి ఎంతో కృషి చేస్తుంటే.. ఆ కొందరు మాత్రం దేశం అభివృద్ధి చెందుతుంటే జీర్ణించుకోలేకపోతున్నారు.

ఈర్ష్యపడుతున్నారు' అని ప్రతిపక్షాలపై ప్రధాని మండిపడ్డారు. ఇరాన్ యుద్ధంతో ఇబ్బందులు ఎదురవుతున్నా.. తాము దేశ ప్రజల కోసం అన్ని రకాల చర్యలు చేపట్టామని.. రై తులపై ఎరువుల ధరల భారం పడకుండా ప్రభుత్వమే భరిస్తున్నదన్నారు. 'అంతర్జాతీ య మార్కెట్‌లో యూరియా బస్తా ధర రూ. 3వేల వరకు ఉంది. ఆ భారాన్ని ప్రభుత్వమే భరిస్తూ.. రైతులకు రూ.300లోపే అందిస్తున్నది. డీఏపీ బస్తా రూ. 5వేలు దా టింది. మనం రూ.1, 350కే ఇస్తున్నాం' అన్నా రు.

### ఎవరేమన్నా వెనక్కి తగ్గను

తనపై విమర్శలు చేసే క్రమంలో దేశవ్యాప్తంగా అశాంతిని సృష్టించేందుకు ప్రతిపక్షా లు ప్రయత్నిస్తున్నాయని ప్రధాని మోదీ అ న్నారు. 'ఎవరెన్ని మాటలన్నా.. నేను వెనక్కి తగ్గను. నా చివరి శ్వాస వరకు దేశ ప్రజల సేవ కోసమే పనిచేస్తా' అని తెలిపారు. ఇటీవల ప్రధాని మోదీని ఉద్దేశించి.. 'మోదీ తం డ్రి కూడా దిగిపోవాల్సిందే' అంటూ ఏఐసీ సీ చీఫ్ మల్లికార్జున ఖర్గే చేసిన కామెంట్లకు పరోక్షంగా ఆయన కౌంటర్ ఇచ్చారు. కాగా, గుజరాత్‌లో ప్రధాని మోదీ రూ. 14 వేల కో ట్ల విలువైన అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టారు.

# రూ.85 వేల కోట్లతో హైదరాబాద్ అభివృద్ధి

### నరెడ్కో ప్రాపర్టీ షో ప్రారంభోత్సవంలో ఉప ముఖ్యమంత్రి భట్టి

చందానగర్ ప్రపంచంలో అభివృద్ధి చెందిన నగరాలకు దీటుగా హైదరాబాద్‌ను తీర్చిదిద్దడంతోపాటు దేశంలోనే అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతున్న రాష్ట్రంగా తెలంగాణను మార్చడమే ప్రభుత్వ లక్ష్యమని ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క పేర్కొన్నారు. శుక్రవారం హైదరాబాద్ మాదాపూర్ హైటెక్స్‌లో నరెడ్కో (నేషనల్ రియల్‌ఎస్టేట్ డెవలప్‌మెంట్ కౌన్సిల్) తెలంగాణ 16వ ప్రాపర్టీ షోను భట్టి ప్రారంభించి మాట్లాడారు."సీఎం రేవంత్‌రెడ్డి సుమారు రూ.85 వేల కోట్లతో హైదరాబాద్ పరిసర ప్రాంతాలను అభివృద్ధిచేసే దిశగా వ్యూహాత్మక ప్రణాళికతో శ్రమిస్తున్నారు. మూసీ పునరుజ్జీవం, ఆర్ఆర్ఆర్, ఫ్యూచర్ సిటీతో హైదరాబాద్ కొత్తరూపు సంతరించుకోనుంది. ప్రతిపక్షాలు మూసీ అభివృద్ధిపై వ్యాఖ్యలు చేయడం హాస్యాస్పదం. టోక్యో, లండన్ వంటి నగరాలు ఏవిధంగా అభివృద్ధి చెందాయో తెలుసుకోవాలి. రాష్ట్ర ఆర్థిక ప్రగతిలో రియల్‌ఎస్టేట్, నిర్మాణ రంగాల పాత్ర అమోఘం. ఆయా రంగాల వారిని మా ప్రభుత్వం సంపద సృష్టికర్తలుగా గుర్తిస్తుంది. నరెడ్కో కమిటీ సభ్యుల సూచనలను పరిగణనలోకి తీసుకొని చర్చిస్తాం. హెచ్‌ఎండీఏ, హైదరాబాద్ గ్రోత్ కారిడార్, మెట్రోరైలు మౌలిక సదుపాయాల కోసం ఇప్పటికే రూ.52 వేల కోట్లు,



వాటర్ సప్లై సీవరేజి బోర్డుకు రూ.15 వేల కోట్లు కేటాయించాం.

గ్రేటర్ హైదరాబాద్ కార్పొరేషన్ పరిధిలో రూ.4 వేల కోట్లు, మల్కాజిగిరి కార్పొరేషన్ పరిధిలో రూ.2,500 కోట్లు, సైబరాబాద్ కార్పొరేషన్ పరిధిలో రూ.2,163 కోట్లు, రోడ్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్‌లో రహదారుల అభివృద్ధికి రూ.500 కోట్లతో పనులు చేపట్టనున్నాం. మూసీ మురికిని వదిలించేందుకు 21 నాలాల వద్ద ఒకేసారి ఎస్టీపీల నిర్మాణానికి అనుమతులిచ్చాం. ఈ నాలాల సంఖ్యను 38కి పెంచే ఆలోచనలో ఉన్నాం. హైదరాబాద్, సికింద్రాబాద్, సైబరాబాద్‌లకు తోడుగా ఫ్యూచర్ సిటీ మరో కీలక అభివృద్ధి కేంద్రంగా నిలుస్తుంది" అని భట్టి విక్రమార్క వివరించారు. ఈ కార్యక్రమంలో మంత్రి అడ్లూరి లక్ష్మణ్‌కుమార్, ఎమ్మెల్సీ భానుప్రసాద్, నరెడ్కో ప్రతినిధులు కాళీప్రసాద్, గోపాలకృష్ణ, సుధాకర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



## ఓటు చోరీపై పార్లమెంటులో
# ప్రత్యేకంగా చర్చిద్దాం రండి

### రాహుల్‌కు అమిత్‌షా సవాలు

లఖ్‌నవూ: ఓటు చోరీ ఆరోపణలు చేస్తున్న రాహుల్ గాంధీపై కేంద్ర హోంమంత్రి అమిత్ షా విమర్శలు గుప్పించారు. విపక్షాల తీరు చూస్తుంటే క్రికెట్ మ్యాచ్ ఓడిపోయాక మరింత కష్టపడి సాధన చేయకుండా అంపైర్ వల్లే పరాజయం పాలయ్యామని ఆరోపిస్తున్నట్లుందని ఎద్దేవా చేశారు. ఓటు చోరీ ఆరోపణలపై చర్చించేందుకు పార్లమెంటు ప్రత్యేక సమావేశాలు ఏర్పాటు చేసేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందన్నారు. పార్లమెంటు వేదికగా ఓటుచోరీపై చర్చకు సిద్ధమా అని షా సవాలు విసిరారు. లఖ్‌నవూలో శుక్రవారం జరిగిన భాజపా రాష్ట్ర వర్కింగ్ కమిటీ సమావేశంలో అమిత్ షా మాట్లాడారు. వచ్చే ఏడాది జరిగే ఉత్తర్‌ప్రదేశ్ శాసనసభ ఎన్నికల్లో భాజపా తిరిగి అధికారాన్ని కైవసం చేసుకుంటుందని ఈ సందర్భంగా ధీమా వ్యక్తం చేశారు. యూపీలో భాజపా మళ్లీ అధికారంలోకి రాగానే పలు రాష్ట్రాల్లో ఇప్పటికే అమలులోకి తెచ్చిన ఉమ్మడి పౌర స్మృతి (యూసీసీ)ని అమల్లోకి తీసుకొస్తామని ప్రకటించారు. ఇండియా కూటమి చేపట్టిన 'చలో దిల్లీ' కార్యక్రమానికి అమిత్ షా అవరోధాలు కల్పిస్తున్నారన్న రాహుల్ ఆరోపణలను భాజపా అధికార ప్రతినిధి సంబిత్ పాత్ర తోసిపుచ్చారు. ప్రజలను తప్పుదోవ పట్టించే అసత్య ప్రచారం చేయొద్దని హితవుపలికారు.

## శబరిమల యాత్రికులకు రూ.2 లక్షల బీమా

తిరువనంతపురం: అయ్యప్ప స్వామి దర్శనానికి శబరిమల వచ్చే భక్తులు/యాత్రికులకు మొట్టమొదటి సారిగా జీవిత బీమా పథకాన్ని ట్రావన్‌కోర్ దేవస్థాన మండలి (టీడీబీ) ప్రకటించింది. నవంబరు 17 నుంచి శబరిమల సీజన్ ప్రారంభంకానున్న నేపథ్యంలో టీడీబీ శుక్రవారం ఈ నిర్ణయం తీసుకుంది. యాత్ర సమయంలో ప్రమాదవశాత్తు ఎవరైనా మృతి చెందితే బాధిత కుటుంబానికి రూ.2లక్షలు అందజేయనున్నట్లు వెల్లడించింది. భారత జీవిత బీమా సంస్థ (ఎల్ఐసీ)తో కలిసి దీనిని అమలు చేస్తున్నట్లు టీడీబీ అధ్యక్షుడు కె.జయకుమార్ తెలిపారు. ప్రీమియంను టీడీబీ సంక్షేమ నిధి నుంచి చెల్లిస్తామన్నారు. ఒక్కో యాత్రా సీజన్‌కు రూ.కోటి వరకు వెచ్చించే అవకాశం ఉందన్నారు. దర్శనానికి సమయాన్ని బుకింగ్ చేసుకునే సమయంలో భక్తుడు, నామినీ వివరాలు సేకరిస్తామని తెలిపారు.

## జీఎస్ఎల్వీ ఎఫ్-18 సక్సెస్

(మొదటి పేజీ తరువాయి)

సేవలను అందించనుంది. దీంతో దేశ నావిగేషన్ బలోపేతం, సముద్రయాన నావిగేషన్, సరిహద్దు భద్రత, పౌరసేవలు, వాతావరణం తదితరాలపై మరింత మెరుగ్గా దృష్టి సారించనున్నారు. ప్రయోగం విజయవంతమైనట్లు ఇస్రో చైర్మన్ వి. నారాయణన్ ప్రకటిస్తూ హర్షం వ్యక్తం చేశారు. ప్రయోగం విజయవంతం పట్ల పలువురు ప్రముఖులు హర్షం వ్యక్తం చేశారు.

### ఎన్‌వీఎస్.03 ప్రత్యేకతలు..

ఈ ఉపగ్రహం 2,232 కిలోల బరువు కలిగి ఉండగా 13 సంవత్సరాలపాటు సేవలందించనుంది. కచ్చితమైన లొకేషన్ సమాచారం అందించడం, విపత్తుల నిర్వహణ, రైల్వే రవాణా వ్యవస్థ, రక్షణ రంగానికి సంబంధించిన భద్రతా అవసరాల్లో ఈ ఉపగ్రహ సేవలు కీలకం కానున్నాయి. ఇతర దేశాలపై ఆధారపడకుండా భారత్ ఈ నావిగేషన్ వ్యవస్థను సొంతంగా అభివృద్ధి చేసింది.

దీంతో ఇతర దేశాల శాటిలైట్ జీపీఎస్‌లపై ఆధారపడటాన్ని తగ్గనుంది. అమెరికా జీపీఎస్‌కు ప్రత్యామ్నాయంగా దీన్ని దేశీయ పరిజ్ఞానంతో నిర్మించారు. ఇందులోని రూబిడియం అటామిక్ క్లాక్‌ను అహ్మదాబాద్‌లోని ఇస్రో కేంద్రం తయారు చేసింది. దీంతో ఎల్ ఎస్ -బ్యాండ్ సిగ్నల్స్‌కు అదనంగా ఎల్ నావిగేషన్ సిగ్నల్స్ ద్వారా 1,500 కి.మీ. సమాచారాన్ని అత్యంత ఖచ్చితంగా సేకరించి అందించనుంది. మొత్తం ఉపగ్రహ వ్యవస్థలో ఈ అటామిక్ క్లాకే కీలకంగా నిలవనుంది.

## పీఆర్సీ లేక మూడేండ్లు.. డీఏలు రాక రెండేండ్లు!

(మొదటి పేజీ తరువాయి)

ఆ నివేదికను సర్కార్ స్వీకరించేందుకు సుముఖంగా లేదు. అంటే దాదాపు మూడేండ్లుగా ఉద్యోగులు, పెన్షనర్లు పీఆర్సీని నష్టపోయారు. ఇక 2025 జనవరి నుంచి డీఏలను సర్కార్ బాకీపడింది. అంటే రెండేండ్ల డీఏలు పెండింగ్‌లో ఉన్నాయి. పీఆర్సీ, డీఏలు పెండింగ్‌లో ఉండటంపై ఉద్యోగ సంఘాల నేతలు తీవ్ర అసంతృప్తి వ్యక్తంచేస్తున్నారు. ఎన్నికల సమయంలో పెండింగ్ డీఏలను తక్షణమే చెల్లిస్తామని కాంగ్రెస్ హామీ ఇచ్చింది. మ్యానిఫెస్టోలోనూ పొందుపరిచింది. కానీ అధికారంలోకి వచ్చాక విస్మరించింది. ఉద్యోగసంఘాలు జేఏసీగా ఏర్పడి చలో హైదరాబాద్‌కు పిలుపునిస్తే.. కార్యాచరణ ప్రకటిస్తే ఇటీవలే రెండు డీఏలను విడుదల చేసింది.

ప్రభుత్వం పెండింగ్‌లోని డీఏలను విడుదల చేయాలని ఆల్ ఇండియా ప్రైమరీ టీచర్స్ ఫెడరేషన్ జాతీయ కార్యదర్శి వై యస్ శర్మ, ప్రాథమిక ఉపాధ్యాయ సంఘం తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు మల్లికార్జున రెడ్డిప్రధాన కార్యదర్శి ఎ . శారద డిమాండ్ చేశారు. పీఆర్సీ నివేదికను తెప్పించుకుని అమలు చేయాలని,. కేంద్ర ప్రభుత్వ తరహాలో డీఏలను ఎప్పటికప్పుడు విడుదల చేయాలని వారు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. లేని పక్షంలో ఉపాధ్యాయులు పోరాటాలు, ఆమరణ దీక్షలు,ఆందోళనలను మరింత ఉధృతం చేయాల్సి వస్తుందని అఖిల భారత ప్రాథమిక ఉపాధ్యాయ సమాఖ్య( ఏఐ పిటిఎఫ్) , తెలంగాణ రాష్ట్ర ప్రాథమిక ఉపాధ్యాయ సంఘం నేడొక సమావేశంలో హెచ్చరించింది.

## ఓటుకు పట్టభద్రులు దూరం?

(మొదటి పేజీ తరువాయి)

వచ్చాయి. వీటిలో 44,147 ఆమోదం పొందగా.. 2,710 తిరస్కరణకు గురయ్యాయి. ఇంకా 3,24,430 పెండింగ్ లో ఉన్నాయి. నల్లగొం డలో 66,148 దరఖాస్తులకు 59,068 పెండింగ్‌లో ఉన్నాయి. ఖమ్మంలో 59,147 దరఖాస్తులు రాగా.. 45,401 ఇంకా పరి ష్కారం కాలేదు. సూర్యాపేటలో 45,785 దరఖాస్తులకు 41,566 పెండింగ్ లో ఉన్నా యి. మహబూబాబాద్‌లో 30,545 దరఖాస్తులకు 23,595 పెండింగ్ లో ఉండటం గమనార్హం. లక్షల దరఖాస్తులు పెండింగ్‌లో ఉండగా, వాటి పరిష్కారానికి జిల్లా వారీ లక్ష్యాలు ప్రకటించారా? రోజువారీగా ఎన్ని దరఖాస్తులు పరిష్కరిస్తున్నారు? ఏ స్థాయిలో ఎంతకాలంగా ఫైళ్లు నిలిచిపోయాయి? అనే అంశాలపై స్పష్టత ఇవ్వడం లేదు.ఈ రెండు ఎమ్మెల్సీ నియోజకవర్గాల్లో కలిపి 2021 ఎన్నికల నాటికే పట్టభద్రుల ఓటర్లు మొత్తం 11,39,744 మంది ఉన్నారు. కానీ, ఇప్పటివరకు ఈ రెండు నియోజకవర్గాల నుంచి 6,71,642 (69 శాతం) మంది మాత్రమే దరఖాస్తు చేసుకు న్నారు. పాత గణాంకాల లెక్కల ప్రకారం చూసినా ఇంకా సుమారు 4.68 లక్షల మంది గ్రాడ్యుయేట్లు ఓటు నమోదు చేసుకోవాల్సి ఉన్నది. మరోవైపు రాష్ట్రంలో ఏటా సుమారు 2.50 లక్షల నుంచి 3 లక్షల మంది వరకు గ్రాడ్యుయేట్లు యూనివర్సిటీ నుంచి బయ టకు వస్తున్నారు. బీటెక్ నుంచి లక్ష, డిగ్రీ నుంచి 1.50 లక్షలు, ఫార్మసీ, ఇతరత్రా కలిపి మరో 30వేల మంది వరకు ఉంటారు. ఇలా మూడేండ్లలో సుమారు 6-7 లక్షల కొత్త గ్రాడ్యుయేట్లు ఓటుకు అర్హులుగా ఉన్నారు. ఇంకా సుమారు 10లక్షల మంది పట్టభద్రులు ఓటు నమోదు చేసుకోవాల్సి ఉన్నది. ఈసారి ఎమ్మెల్సీ ఎన్నికల్లో పట్టభద్రుల ఓటర్ల సంఖ్య 12-13 లక్షలకు చేరాల్సి ఉన్నది. ఓటరు నమోదు సరళిని చూస్తే గతంలో ఉన్న ఓటర్ల సంఖ్యకైనా చేరుతామా? అని అనుమానాలు తలెత్తుతున్నాయి..??



# పారమితలో ఎయిర్ రైఫిల్, పిస్టల్ షూటింగ్ అకాడమీ ప్రారంభం

**కరీంనగర్ టౌన్, అక్టోబరు 30 ప్రజా తీర్పు)**

నగరంలోని పద్మనగర్, పారమిత హెరిటేజ్ పాఠశాలలో 10 మీటర్ల ఎయిర్ రైఫిల్, పిస్టల్ షూటింగ్ అకాడమీని పారమిత విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ ఇ ప్రసాదరావు జ్యోతి ప్రజ్వలన చేసి, రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యతో పాటు క్రీడలకూ ప్రాధాన్యమిస్తూ విద్యార్థులలో దాగి ఉన్న క్రీడా ప్రతిభను వెలికితీయాలనే లక్ష్యంతో ఈ సదుపాయాన్ని ఏర్పాటు చేశామని తెలిపారు. షూటింగ్ క్రీడ వల్ల విద్యార్థుల్లో ఏకాగ్రత, క్రమశిక్షణ, సహనం, మానసిక స్థిరత్వం, ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించడానికి దోహదపడుతుందన్నారు. లక్ష్యంపై దృష్టి కేంద్రీకరించడం, ఒత్తిడిని అధిగమించడం, సమయానుకూలంగా నిర్ణయాలు తీసుకోవడం వంటి నైపుణ్యాలను ఈ క్రీడ ద్వారా అభివృద్ధి చేసుకోవచ్చన్నారు. పాఠశాల స్థాయిలోనే శిక్షణ పొందడం వల్ల విద్యార్థులు తమ ప్రతిభను మెరుగుపరుచుకుని, భవిష్యత్తులో రాష్ట్ర, జాతీయ, అంతర్జాతీయ స్థాయి పోటీల్లో రాణించేందుకు అవకాశం ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్స్ ప్రసూన, రష్మిత, రాకేష్, అనుకర్ రావు, వినోద్ రావు, వియుయం ప్రసాద్, హన్మంతరావు, ప్రిన్సిపాల్ గోపీకృష్ణ, షూటింగ్ రేంజ్ ఆఫీసర్ బొప్పు సత్యం, కోఆర్డినేటర్లు, ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.



# స్వగ్రామానికి వెళ్తుండగా గుండెపోటు.. బైక్‌పైనే కుప్పకూలి మెకానిక్ మృతి

**జనగామలో విషాద ఘటన.. బచ్చన్నపేట మండలానికి చెందిన బోడ లింగం (49) మృతి**

**(ఇమ్రాన్ జోహ్రా, ప్రజాతీర్పు, కరీంనగర్) అక్టోబర్ 30**

జనగామ జిల్లాలో విషాదకర ఘటన చోటుచేసుకుంది. బచ్చన్నపేట మండలం ఇటుకాలపల్లి గ్రామానికి చెందిన బోడ లింగం (49) గుండెపోటుతో మృతి చెందారు. మోటార్ మెకానిక్‌గా పనిచేస్తున్న ఆయన బుధవారం తన మోటార్‌సైకిల్ మరమ్మతుల కోసం జనగామకు వచ్చారు. మరమ్మతు పనులు పూర్తయిన అనంతరం బైక్‌ను తీసుకుని స్వగ్రామానికి బయలుదేరారు. ఈ క్రమంలో సిద్దిపేట రహదారిపై ఉన్న వంతెన సమీపానికి చేరుకోగానే అకస్మాత్తుగా తీవ్ర గుండెపోటుకు గురై బైక్‌పైనే కుప్పకూలిపోయారు. ఈ ఆకస్మిక ఘటనతో స్థానికంగా విషాదం నెలకొంది. కుటుంబ సభ్యులకు ఈ విషయం తెలిసి తీవ్ర విషాదంలో మునిగిపోయారు. స్థానికులు కూడా ఈ ఘటనపై విచారం వ్యక్తం చేశారు. ఈ ఘటనకు సంబంధించిన పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

# గ్రామీణ ప్రాంతాల అభివృద్ధికి ప్రభుత్వం పెద్దపీట - మంత్రి సీతక్క

- విద్య, మౌలిక సదుపాయాలు, రైతుల సంక్షేమమే ప్రభుత్వ ప్రాధాన్యత

**ములుగు జిల్లా అక్టోబర్ 30 ప్రజా తీర్పు ప్రతి నిధి )**



ములుగు గ్రామీణ ప్రాంతాల సమగ్ర అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం కట్టుబడి ఉందని మంత్రి సీతక్క స్పష్టం చేశారు. గ్రామీణ ప్రాంతాల్లో ప్రజలకు మెరుగైన మౌలిక సదుపాయాలు కల్పించడంతో పాటు విద్య, వైద్యం, రహదారులు, వ్యవసాయ రంగాల అభివృద్ధికి ప్రభుత్వం ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తోందని తెలిపారు. గురువారం ములుగు జిల్లా వెంకటాపూర్ మండలంలో నిర్వహించిన కార్యక్రమంలో మంత్రి సీతక్క పాల్గొన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులకు విద్య ప్రాముఖ్యత, వ్యక్తిగత భద్రత, సైబర్ నేరాల పట్ల అప్రమత్తత, పోక్సో చట్టాలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ బాలల భద్రత ప్రతి ఒక్కరి బాధ్యత అని, విద్యార్థులు చదువుతో పాటు సమాజంలో జరుగుతున్న పరిణామాలపై అవగాహన కలిగి ఉండాలని సూచించారు. బాలల హక్కులకు భంగం కలిగించే ఘటనలను ఎట్టి పరిస్థితుల్లోనూ ఉపేక్షించకూడదని పేర్కొన్నారు. గ్రామీణ ప్రాంతాల అభివృద్ధితోనే రాష్ట్ర అభివృద్ధి సాధ్యమవుతుందని, ప్రజల అవసరాలను గుర్తించి సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తుందని మంత్రి సీతక్క పేర్కొన్నారు.



# చలో ఢిల్లీ ఓట్ బచావో దేశ్ బచావో

**(వి వెంకటేష్ ప్రజాతీర్పు మంచిర్యాల స్టాఫ్ రిపోర్టర్) అక్టోబర్ 30**

మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి శాసనసభ్యులు, గడ్డం వినోద్ వెంకట స్వామి ఆదేశాల మేరకు ప్రజాస్వామ్యాన్ని పరిరక్షించేందుకు, ప్రతిఒక్కరి ఓటు హక్కు కాపాడమే లక్ష్యంగా న్యూఢిల్లీ రామ్‌లీలా మైదాన్ లో నవంబర్ 1న నిర్వహించ తలపెట్టిన "చలో ఢిల్లీ ఓట్ బచావో, దేశ్ బచావో" ఈ కార్యక్రమంలో పాల్గొనేందుకు న్యూఢిల్లీకి తరలివెళ్లిన బెల్లంపల్లి కాంగ్రెస్ మాజీ మున్సిపల్ చైర్మన్ మత్తమారి సూరిబాబు, శ్యామ్, శ్రీనివాస్,మునిమంద రమేష్,దావ రమేష్,డి కొండ రాయలింగు,చిప్ప మనోహర్,నెల్లి రమేష్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు.

# మైనారిటీ మహిళలకు స్వయం ఉపాధి ప్రోత్సాహం

**ఎమ్మెల్యే డా. సంజయ్ కుమార్.**

**( కళాశ్రీ గుండేటి రాజు ప్రజాతీర్పు జగిత్యాల స్టాఫ్ రిపోర్టర్ ) అక్టోబర్ 30.**



జగిత్యాల ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో జగిత్యాల రూరల్ మండలం పొలాస,నర్సింగ పూర్ గ్రామాలకు చెందిన ముస్లిం మైనారిటీ మహిళలకు ఇందిరమ్మ మైనారిటీ మహిళా యోజన పథకం 2025--26 కార్యక్రమంలో భాగంగా స్వయం ఉపాధి కల్పన నిమిత్తం మంజూరైన చెక్కులను జగిత్యాల శాసనసభ్యులు డా. సంజయ్ కుమార్ అందజేశారు. ఈ సందర్భంగా పొలాసకు చెందిన యండి సైమా సమీర్, రహీమ బేగం ఖాజా మొహినోద్దీన్, నర్సింగపూర్ గ్రామానికి చెందిన అఫ్రీనా బేగం యం డి భాషా లకు ఒక్కొక్కరికి రూ.50,000 చొప్పున చెక్కులను ఎమ్మెల్యే అందజేశారు. మైనారిటీ మహిళలు స్వయం ఉపాధి ద్వారా ఆర్థికంగా అభివృద్ధి చెందేలా తెలంగాణ ప్రభుత్వం పలు సంక్షేమ పథకాలను అమలు చేస్తోందని ఎమ్మెల్యే డా. సంజయ్ కుమార్ తెలిపారు. ప్రభుత్వం అందిస్తున్న ఆర్థిక సహాయాన్ని సద్వినియోగం చేసుకుని మహిళలు స్వయం ఉపాధి రంగంలో రాణించాలని ఆయన ఆకాంక్షించారు. సంపన్న దేశాలలో సైతం ప్రభుత్వం అందరికీ ప్రభుత్వ ఉద్యోగాలు ఇవ్వలేదు అని,స్వయం ఉపాధి అవకాశాలు సృష్టించుకోవాలీ అని ప్రభుత్వ సహకారం ఉంటుందని అన్నారు. మహిళా సాధికారికత,ఆర్థిక అభివృద్ధి కి ప్రభుత్వం కృషి చేస్తోందని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం యూనియన్ బ్యాంక్ ఆధ్వర్యం లో ద్వారా మహిళలకు శిక్షణ ఇచ్చే కార్యక్రమం చేపట్టిందని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గాజంగి నందయ్య, ఎంపీడీవో రమాదేవి, సర్పంచ్ మీల్కూరి శంకర్, మాజీ జెడ్పీటీసీ పెండెం రాములు, నాయకులు శ్రీరాం భిక్షపతి, జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు ముఖీద్ తదితరులు పాల్గొన్నారు.

# పోలీస్ అమరవీరుల స్ఫూర్తితో ఇల్లందులో మెగా రక్తదానం

**రక్తదానం – ప్రాణదానం అంటున్న ఇల్లందు డీఎస్పీ వెంకన్న బాబు**

**(పొనకంటి ఉపేందర్ రావు ప్రజాతీర్పు ఇల్లందు) అక్టోబర్ 30**



పోలీస్ అమరవీరుల సంస్మరణ వారోత్సవాలలో భాగంగా శుక్రవారం ఇల్లందు పోలీస్ సబ్ డివిజన్ ఆధ్వర్యంలో మెగా రక్తదాన శిబిరాన్ని ఘనంగా నిర్వహించారు. ఇల్లందు సింగరేణి జనరల్ మేనేజర్ కృష్ణయ్య, ఇల్లందు డీఎస్పీ వెంకన్న బాబు ముఖ్య అతిథులుగా హాజరై శిబిరాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఇల్లందు, టేకులపల్లి, గుండాల సీఐలు సురేష్, సత్యనారాయణ, ఎస్ ఐ లు కోగిల తిరుపతి, పలువురు ఎస్సైలు, పోలీస్ సిబ్బంది, స్థానికులు పెద్ద సంఖ్యలో పాల్గొని స్వచ్ఛందంగా రక్తదానం చేశారు.

### ఒక్కసారి రక్తదానం – ముగ్గురికి ప్రాణదానం

ఈ సందర్భంగా డీఎస్పీ వెంకన్న బాబు మాట్లాడుతూ, రక్తదానం చేయడం వల్ల ఒక యూనిట్ రక్తం నుండి ప్లాస్మా, రెడ్ సెల్స్, ప్లేట్ లెట్స్ విడగొట్టి ముగ్గురికిఉపయోగపడుతుందని అన్నారు. అమరవీరుల త్యాగాన్ని స్మరించుకుంటూ పోలీస్ శాఖ ఆధ్వర్యంలో ఇలాంటి సేవా కార్యక్రమాలు నిర్వహించడం గర్వకారణమని పేర్కొన్నారు.

### రక్తదానంపై అపోహలు వద్దు

సింగరేణి జీఎం కృష్ణయ్య మాట్లాడుతూ, రక్తదానం చేస్తే నీరసం వస్తుందన్నది కేవలం అపోహ మాత్రమేనని, ఇచ్చిన రక్తం 48 గంటల్లో తిరిగి తయారవుతుందని, కొత్త కణాలు ఉత్పత్తి అయ్యి ఆరోగ్యానికి మేలు చేస్తుందని తెలిపారు.

### రక్తదానం యొక్క ప్రాధాన్యత

ప్రతి 2 సెకన్లకు ఒకరికి రక్తం అవసరం అవుతోంది. రోడ్డు ప్రమాదాలు, ఆపరేషన్లు, క్యాన్సర్, తలసేమియా, గర్భిణీ స్త్రీలకు రక్తం ప్రాణాధారం. రక్తాన్ని కృత్రిమంగా తయారు చేయలేం. 18-65 ఏళ్ల వయసు, 45 కేజీల బరువు ఉన్న ప్రతి ఆరోగ్యవంతుడు ప్రతి 3 నెలలకు ఒకసారి రక్తదానం చేయవచ్చు. రక్తదానం వల్ల గుండెపోటు ప్రమాదం తగ్గడంతో పాటు కొత్త రక్త కణాలు ఉత్పత్తి అవుతాయి.

### పోలీస్ అమరవీరులకు నిజమైన నివాళి

దేశం కోసం ప్రాణాలు అర్పించిన అమరవీరుల త్యాగానికి గుర్తుగా ప్రతి ఒక్కరూ రక్తదానం చేసి, ఆపదలో ఉన్నవారికి చేయూతనివ్వాలని డీఎస్పీ పిలుపునిచ్చారు. చివరగా రక్తదాతలను అధికారులు అభినందనలు తెలిపారు.

# భారతీయులున్న నౌకపై లింపెట్ మైన్స్‌తో దాడి



హొర్ముజ్ జలసంధిలో వరుసగా చమురు నౌకలపై దాడులు కలకలం రేపుతున్నాయి. అక్టోబర్ 30న పనామా జెండాతో ప్రయాణిస్తున్న ఎంటీ లూయిన్ 1 ఆయిల్ ట్యాంకర్‌పై లింపెట్ మైన్స్‌తో దాడి జరిగింది. ఈ నౌకలో 27 మంది భారతీయులున్నారు. ఈ దాడిలో నౌక ఇంజిన్ గదిలో మంటలు చెలరేగాయి. అయితే సిబ్బంది అప్రమత్తంగా వ్యవహరించి మంటలను అదుపులోకి తీసుకువచ్చారు. నౌకలోని భారతీయులందరూ సురక్షితంగా బయటపడ్డారని కేంద్ర నౌకాయాన శాఖ మంత్రి సర్బానంద సోనోవాల్ తెలిపారు.



# ఓటు హక్కు పరిరక్షణ కోసం ఢిల్లీకి కరీంనగర్ కాంగ్రెస్ బృందం

- 'ఓటు బచావో – దేశ్ బచావో.. ప్రజాస్వామ్యాన్ని కాపాడండి – భారతదేశాన్ని రక్షించండి' నినాదంతో నవంబర్ 1న ర్యాలీ

**(ఇమ్రాన్ జోహ్రా, ప్రజాతీర్పు, కరీంనగర్) అక్టోబర్ 30**

ఏఐసీసీ పిలుపు మేరకు, టీపీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ ఆధ్వర్యంలో, ముఖ్యమంత్రి ఏ. రేవంత్ రెడ్డి నాయకత్వంలో, రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ నేతృత్వంలో చేపట్టిన 'ఢిల్లీకి తరలిరండి -- ఓటును కాపాడండి.. దేశాన్ని రక్షించండి.. ప్రజాస్వామ్యాన్ని కాపాడండి.. భారతదేశాన్ని రక్షించండి' నినాదంతో కరీంనగర్ కాంగ్రెస్ నాయకులు ఢిల్లీకి బయలుదేరారు. నవంబర్ 1న న్యూఢిల్లీలో ప్రతిపక్ష భారత కూటమి ఆధ్వర్యంలో నిర్వహించనున్న భారీ ర్యాలీ, రామ్‌లీలా మైదానంలో జరిగే బహిరంగ సభలో పాల్గొనేందుకు కరీంనగర్ నగరం నుంచి సుమారు 40 మందితో కూడిన కాంగ్రెస్ బృందం బస్సులో బయలుదేరింది. ఈ బస్సును కరీంనగర్ నగరపాలక సంస్థ కాంగ్రెస్ అధ్యక్షుడు వైద్యుల అంజన్ కుమార్ కాంగ్రెస్ పార్టీ జెండా ఊపి ప్రారంభించారు.

### ఓటు హక్కు స్వేచ్ఛ కోసం పోరాటం: వైద్యుల అంజన్ కుమార్

ఈ సందర్భంగా వైద్యుల అంజన్ కుమార్ మాట్లాడుతూ.. దేశ స్వాతంత్ర్యం కోసం గతంలో స్వాతంత్ర్య సమరయోధులు ఏ విధంగా పోరాటం చేశారో, నేడు ఓటు హక్కు స్వేచ్ఛ, ప్రజాస్వామ్య పరిరక్షణ కోసం రాహుల్ గాంధీ నాయకత్వంలో అదే స్ఫూర్తితో పోరాటం సాగిస్తున్నామని తెలిపారు. ఢిల్లీలోని రామ్‌లీలా మైదానంలో జరగనున్న భారీ బహిరంగ సభకు కరీంనగర్ నుంచి కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలమంతా బయలుదేరుతున్నామని చెప్పారు. భారత కూటమికి మద్దతుగా నిర్వహిస్తున్న ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేస్తామని స్పష్టం చేశారు. జ్ఞానేశ్ కుమార్‌ను పదవి నుంచి తొలగించాలనే డిమాండ్ నెరవేరే వరకు ఈ ఉద్యమం ఆగదని పేర్కొన్నారు. గతంలో సైమన్ కమిషన్‌కు వ్యతిరేకంగా స్వాతంత్ర్య సమరయోధులు పోరాడిన స్ఫూర్తితో, నేడు 'జ్ఞానేశ్ కుమార్ గో బ్యాక్' నినాదంతో ఓటు హక్కు స్వేచ్ఛను కాపాడేందుకు చేపట్టిన ఉద్యమంలో అందరూ భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. ప్రజాస్వామ్య విలువలను కాపాడటం, ఓటు హక్కు పరిరక్షణ కోసం కాంగ్రెస్ పార్టీ చేపట్టిన ఈ పోరాటంలో కరీంనగర్ కాంగ్రెస్ శ్రేణులు ఐక్యంగా పాల్గొంటాయని వైద్యుల అంజన్ కుమార్ తెలిపారు.

# జీఎస్ఎల్వీ-ఎఫ్ 18 ప్రయోగం విజయవంతం

భారత తదుపరి నావిగేషన్ ఉపగ్రహం ఎన్‌వీఎస్-03ని మోసుకెళ్లిన జీఎస్ఎల్వీ రాకెట్ శుక్రవారం అర్ధరాత్రి విజయవంతంగా నింగిలోకి దూసుకెళ్లింది. అర్ధరాత్రి 11:51 గంటలకు ఆంధ్రప్రదేశ్‌లోని శ్రీహరికోటలో ఉన్న సతీష్ ధవన్ అంతరిక్ష కేంద్రం(ఎస్‌డీఎస్‌సీ-షార్) రెండో ప్రయోగ వేదిక నుంచి ఈ రాకెట్ రోదసిలోకి దూసుకెళ్లింది. 50 మీటర్ల ఎత్తు, మూడు దశలు కలిగిన ఈ రాకెట్ ప్రయోగ సమయంలో 420 టన్నుల బరువు ఉంది.

# జగిత్యాల ప్రజల గుండెల్లో చెరగని ముద్ర

- మాజీ ఏఎస్పీ ఎన్. బాలసుబ్రహ్మణ్యం కన్నుమూత...

**( కళాశ్రీ గుండేటి రాజు ప్రజాతీర్పు జగిత్యాల స్టాఫ్ రిపోర్టర్ ) అక్టోబర్ 30.**



నిజాయితీ, క్రమశిక్షణ, నిబద్ధతతో పోలీసు అధికారిగా ప్రత్యేక గుర్తింపు పొందిన జగిత్యాల మాజీ ఏఎస్పీ, ఐపీఎస్ అధికారి ఎన్. బాలసుబ్రహ్మణ్యం కన్నుమూశారు. అనారోగ్య సమస్యలతో అమెరికాలో చికిత్స పొందుతూ శుక్రవారం ఉదయం 8 గంటలకు తుదిశ్వాస విడిచినట్లు కుటుంబ వర్గాల సమాచారం. ఆయన మరణవార్తతో పోలీసు వర్గాల్లో విషాదం నెలకొంది. ముఖ్యంగా ఆయనతో కలిసి పనిచేసిన అధికారులు, సిబ్బంది పాత జ్ఞాపకాలను గుర్తు చేసుకుంటున్నారు.

### 1996లో జగిత్యాలలో ప్రత్యేక గుర్తింపు

1996లో జగిత్యాల ఏఎస్పీగా బాలసుబ్రహ్మణ్యం, ఉమ్మడి కరీంనగర్ జిల్లా ఎస్పీగా ఉమేష్ చంద్ర విధులు నిర్వహించారు. ఆ సమయంలో జిల్లాలో శాంతిభద్రతల పరిరక్షణకు ప్రాధాన్యమిస్తూ అక్రమ ఫైనాన్స్, అధిక వడ్డీ వ్యాపారాలు, ఇతర అక్రమ కార్యకలాపాల నియంత్రణకు చర్యలు చేపట్టారు. వారి వ్యవహారాలపై నిఘా పెంచి, చట్టాన్ని కఠినంగా అమలు చేశారు. సామాన్య ప్రజలకు భద్రత కల్పించడంలో ఈ ఇద్దరు అధికారులు తమదైన ముద్ర వేశారు. అనంతరం బాలసుబ్రహ్మణ్యం 1998లో హైదరాబాద్ గ్రేహౌండ్స్ విభాగానికి బదిలీ అయ్యారు.

### రాజకీయ ఒత్తిళ్లకు అతీతంగా విధి నిర్వహణ

విధి నిర్వహణలో క్రమశిక్షణ, నిబద్ధతకు ప్రాధాన్యమిస్తూ చట్టప్రకారం వ్యవహరించడం బాలసుబ్రహ్మణ్యం ప్రత్యేకతలుగా అప్పటి సిబ్బంది గుర్తు చేసుకుంటున్నారు. అధికార హోదా ఏదైనా చట్టం ముందు అందరూ సమానులనే సూత్రానికి అనుగుణంగా పనిచేసిన అధికారిగా ఆయనకు గుర్తింపు ఉంది. ప్రజలకు జవాబుదారీగా ఉండే పోలీసు వ్యవస్థ కోసం ఆయన చూపిన చొరవ జగిత్యాల ప్రాంత ప్రజల జ్ఞాపకాల్లో నిలిచిపోయింది. పోలీసు విధుల్లో రాజకీయ, ఇతర ఒత్తిళ్లకు తలొగ్గకుండా నిబంధనల ప్రకారం వ్యవహరించాలనే దృక్పథాన్ని ఆయన ఎంతో ప్రతిబింబించింది.

### ఉమేష్ చంద్ర త్యాగం మరువలేనిది

బాలసుబ్రహ్మణ్యం సేవలను స్మరించుకునే సందర్భంలో అప్పటి కరీంనగర్ జిల్లా ఎస్పీ ఉమేష్ చంద్రను గుర్తు చేసుకోవాల్సిందే. నక్సల్స్ వ్యతిరేక చర్యల్లో కీలక పాత్ర పోషించిన ఉమేష్ చంద్ర 1999 సెప్టెంబరు 4న హైదరాబాద్‌లోని సంజీవరెడ్డి నగర్ ప్రాంతంలో నక్సలైట్ల కాల్పుల్లో ప్రాణాలు కోల్పోయారు. ఆయనతోపాటు డ్రైవర్, గన్‌మెన్ కూడా మరణించారు. విధి నిర్వహణలో ప్రాణత్యాగం చేసిన ఉమేష్ చంద్ర పోలీసు శాఖలో ధైర్యసాహసాలకు, నిబద్ధతకు ప్రతీకగా నిలిచారు.

### పోలీసు శాఖకు తీరని లోటు

నాడు ఉమేష్ చంద్ర మరణం పోలీసు శాఖను తీవ్ర విషాదంలో ముంచగా, నేడు బాలసుబ్రహ్మణ్యం మరణవార్త మరోసారి ఆ జ్ఞాపకాలను తట్టిలేపుతోంది. వీరిద్దరితో కలిసి పనిచేసిన పోలీసు అధికారులు, సిబ్బంది వారి క్రమశిక్షణ, నిబద్ధత, విధి నిర్వహణ తీరును గౌరవంగా స్మరించుకుంటున్నారు. వారి దృష్టిలో వారు కేవలం ఉన్నతాధికారులు మాత్రమే కాదు.. విధి నిర్వహణలో ఆదర్శంగా నిలిచిన నాయకులు. ఒకరి ప్రాణత్యాగం, మరొకరి సుదీర్ఘ సేవలు పోలీసు శాఖ చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోనున్నాయి. బాలసుబ్రహ్మణ్యం పోలీసు శాఖలోనే కాకుండా పరిపాలనా రంగంలోనూ కీలక బాధ్యతలు నిర్వహించారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ ఎండీగా, రవాణా కమిషనర్‌గా, రియల్‌టైమ్ గవర్నెన్స్ సొసైటీ ముఖ్య కార్యనిర్వహణాధికారిగా పనిచేశారు. రవాణా సేవలను సాంకేతికతతో అనుసంధానిస్తూ పౌరులకు మరింత సులభంగా, పారదర్శకంగా అందించే విధానాల అమలులో కృషి చేశారు. 1994 బ్యాచ్‌కు చెందిన ఆయన 2026 ఆగస్టులో పదవీ విరమణ చేశారు. పదవీ విరమణ చేసిన కొద్ది కాలానికే ఆయన కన్నుమూయడం విషాదకరం. ఆయన భౌతికకాయాన్ని అమెరికా నుంచి భారత్‌కు ఎప్పుడు తీసుకువస్తారనే వివరాలు తెలియాల్సి ఉంది.

# ఇందిరమ్మ ఇంటి నిర్మాణానికి అడ్డుగా విద్యుత్ వైర్లు.. అధికారులకు విన్నవించినా స్పందన కరువు!

**కొత్తగూడెం జిల్లా, అక్టోబర్ 30**

**ప్రజా తీర్పు భద్రాద్రి**



సొంతింటి కల నెరవేరుతుందనుకున్న నిరుపేద కుటుంబానికి విద్యుత్ వైర్ల సమస్య అడ్డంకిగా మారింది. సుజాతనగర్ 21వ డివిజన్ అంబేద్కర్ నగర్ పరిధిలో నిరుపేద దళిత కుటుంబానికి చెందిన కుక్కముడి లక్ష్మికి రాష్ట్ర ప్రభుత్వం మొదటి విడతలో ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేసింది. ఎన్నో ఏళ్లుగా పూరిగుడిసెలో జీవిస్తున్న తమకు ప్రభుత్వం ఇల్లు మంజూరు చేయడంతో ఆ కుటుంబంలో ఆనందం వెల్లివిరిసింది. తమకు ఉన్న స్థలంలో ఇంటి నిర్మాణ పనులు ప్రారంభించి, ఎన్నో ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటూ అప్పులు చేసి స్లాబ్ స్థాయి వరకు నిర్మాణం చేపట్టారు. అయితే ఇంటిపై నుంచి విద్యుత్ వైర్లు వెళ్తుండటంతో స్లాబ్ వేయడానికి వీలుకావడం లేదని బాధిత కుటుంబం ఆవేదన వ్యక్తం చేస్తోంది. ఈ సమస్యను పరిష్కరించాలని పలుమార్లు విద్యుత్ శాఖ అధికారులకు విన్నవించినప్పటికీ ఎలాంటి స్పందన లేదని వాపోతున్నారు. ప్రభుత్వం అందించిన ఆర్థిక సహాయానికి అదనంగా అప్పులు చేసి ఇంటి నిర్మాణం చేపట్టామని, ప్రస్తుతం విద్యుత్ వైర్ల కారణంగా పనులు నిలిచిపోవడంతో తమ పరిస్థితి దయనీయంగా మారిందని తెలిపారు. సమస్యను సంబంధిత మంత్రి పొంగులేటి దృష్టికి తీసుకెళ్లి పరిష్కారం పొందాలని భావిస్తున్నప్పటికీ తమ సమస్యకు పరిష్కారం లభించడం లేదని ఆవేదన చెందుతున్నారు. ఎన్నో ఏళ్లుగా గుడిసెలో జీవించిన తమకు సొంతింటి కల నెరవేరుతుందని ఆశపడితే, ఇప్పుడు విద్యుత్ వైర్లు అడ్డంకిగా మారాయని కన్నీరుమున్నీరవుతున్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం, విద్యుత్ శాఖ ఉన్నతాధికారులు స్పందించి ఇంటి నిర్మాణానికి అడ్డుగా ఉన్న విద్యుత్ వైర్లను తొలగించడం లేదా సురక్షితంగా మరో మార్గంలో ఏర్పాటు చేయడం ద్వారా తమకు న్యాయం చేయాలని బాధిత కుటుంబం కోరుతోంది.

### కాలనీలో విద్యుత్ ప్రమాదాల భయం

ఇదిలా ఉండగా అంబేద్కర్ నగర్ కాలనీలో విద్యుత్ స్తంభాలు, వైర్ల సమస్యలు చాలాకాలంగా కొనసాగుతున్నాయని స్థానికులు చెబుతున్నారు. కాలనీలో విద్యుత్ స్తంభాలు చిందరవందరగా ఉండటంతో పాటు నివాస గృహాల మధ్యనే ట్రాన్స్‌ఫార్మర్ ఏర్పాటు చేశారని పేర్కొంటున్నారు. ఈ సమస్యలపై పలుమార్లు సంబంధిత అధికారులకు, ప్రజాప్రతినిధులకు విన్నవించినా పరిష్కారం లభించడం లేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గతంలో విద్యుత్ స్తంభాలు, వైర్ల కారణంగా ప్రమాదాలు చోటుచేసుకున్నాయని గుర్తుచేస్తున్నారు. భవిష్యత్తులో ప్రాణ, ఆస్తి నష్టం జరగకుండా విద్యుత్ శాఖ అధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలించి, కాలనీలోని విద్యుత్ సమస్యలను తక్షణమే పరిష్కరించాలని అంబేద్కర్ నగర్ కాలనీవాసులు కోరుతున్నారు.



## రోజువారీ లక్ష్యాలను నిర్దేశించుకుని రీ సర్వే పూర్తి చేయాలి

### జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా

**నిర్మల్ జిల్లా ప్రతినిధి, అక్టోబర్ 30 (ప్రజాతీర్పు )**

రోజువారీగా లక్ష్యాలను నిర్దేశించుకుని రీ సర్వే ప్రక్రియను పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా అధికారులను ఆదేశించారు. శుక్రవారం సర్సాపూర్ (జి) మండలం చాక్ పల్లి గ్రామంలో కొనసాగుతున్న భూముల రీ సర్వే ను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా గ్రామంలో చేపట్టిన భూముల రీ సర్వే వివరాలు అధికారులను అడిగి తెలుసుకున్నారు. మొత్తం రీ సర్వే చేయాల్సిన భూమి, పట్టా భూములు, ఎస్ఆర్ఎస్పీ భూములు, తదితర భూముల వివరాలు అడిగారు. భూముల హద్దుల గుర్తింపు పక్కాగా ఉండాలన్నారు. రీ సర్వే ప్రక్రియ పారదర్శకంగా పూర్తి చేయాలని పేర్కొన్నారు. సర్వే బృందం మొత్తం సభ్యుల పర్యవేక్షణలో, సంబంధిత రైతుల సమక్షంలో మాత్రమే సర్వే చేపట్టాలన్నారు. నిర్ణీత గడువులోగా రీ సర్వే ప్రక్రియను పూర్తి చేయాలన్నారు. రీ సర్వే ప్రక్రియ చేపట్టే సిబ్బంది తప్పనిసరి ఎండ నుండి రక్షణ పొందేలా టోపీలు ధరించాలని సూచించారు. తాగునీరు తగినంత అందుబాటులో ఉంచుకోవాలని అన్నారు. ఓఆర్ఎస్ ద్రావణం తీసుకోవాలని పేర్కొన్నారు. అధికారులు, రైతుల పరస్పర సమన్వయంతో రీ సర్వే ప్రక్రియను పకడ్బందీగా పూర్తి చేయాలని తెలిపారు. స్థానిక రైతుతో మాట్లాడుతూ, ఆయన సాగు చేసిన పంటల వివరాలను అడిగి తెలుసుకున్నారు. ప్రస్తుత వాతావరణ పరిస్థితులు, నీటి కొరత అంశాలను బేరీజు వేసుకొని తక్కువ నీటితో పండే పంటలు మాత్రమే పండించాలని సూచించారు. వ్యవసాయ క్షేత్రంలో పంట కుంటలు (ఫామ్ పాండ్) లు నిర్మించుకోవాలని అన్నారు. పంట కుంటల నిర్మాణంతో భవిష్యత్తులో నీటి ఇబ్బందులు కలగకుండా ఉంటాయని చెప్పారు. రైతులు తమ పంట పొలాలలో పంట కుంటలు నిర్మించుకునే విధంగా అధికారులు ప్రోత్సహించాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో తహసిల్దార్ శ్రీకాంత్, సర్వేయర్ విలాస్, సర్పంచ్ సుధాకర్, ఇతర అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.



## విబిజి రామ్ జీ పనులు సమర్థవంతంగా చేపట్టాలి

### జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా

**నిర్మల్ జిల్లా ప్రతినిధి, అక్టోబర్ 30 (ప్రజాతీర్పు ):**

విబిజి రామ్ జీ పనులు సమర్థవంతంగా చేపట్టాలని జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా అన్నారు. శుక్రవారం జిల్లా కలెక్టర్ లోకేశ్వరం మండలం అర్లి – గొడిసెర గ్రామంలో పర్యటించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, విబిజి రామ్ జీ కింద గ్రామంలో ప్రతి ఒక్కరు ఉపాధి పొందాలని పేర్కొన్నారు. స్థానిక ప్రజా ప్రతినిధులు జాబ్ కార్డులు కలిగి ఉన్న వారిని కూలి పనులకు వెళ్లేలా ప్రోత్సహించాలని సూచించారు. విబిజి రామ్ జీ కార్యక్రమం కింద విస్తృతంగా నీటి సంరక్షణ నిర్మాణాలు చేపట్టాలని చెప్పారు. నీటి సంరక్షణ చర్యల వల్ల భవిష్యత్తులో నీటి సమస్యలు తలెత్తకుండా ఉంటాయని పేర్కొన్నారు.గ్రామంలో స్వాధ్యాయి వృక్ష మందిరానికి స్థలం కేటాయింపు అంశంపై స్థానికులతో మాట్లాడారు. వృక్ష మందిరం కార్యక్రమానికి సంబంధించిన వివరాలను సంబంధిత వ్యక్తులను అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వ నిబంధనల ప్రకారం, లీజు, ఇతర మార్గాల ద్వారా వృక్షాలు నాటేందుకు స్థలాన్ని కేటాయించే అంశంపై అధికారులకు సూచనలు చేశారు. సంబంధిత స్థలాన్ని కలెక్టర్ పరిశీలించారు. సదరు ప్రాంతంలో గ్రావెల్, స్టోన్ మెటీరియల్ ఉన్నదేమో తెలుసుకునేందుకు మైనింగ్ అధికారుల ద్వారా వివరాలు సేకరించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ సూర్యారావు, సర్పంచ్ జంగం ప్రసన్న, గ్రామస్తులు, ఇతర అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ విద్యాసంస్థలు, ఆసుపత్రులలో సౌకర్యాల మెరుగుదలకు ప్రత్యేక చర్యలు

### జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్

**(వి వెంకటేష్ ప్రజాతీర్పు మంచిర్యాల స్టాఫ్ రిపోర్టర్) అక్టోబర్ 30**



జిల్లా లోని ప్రభుత్వ విద్యాసంస్థలు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, ఇతర ప్రభుత్వ కార్యాలయాలను సంబంధిత అధికారులు నిరంతరం పర్యవేక్షిస్తూ ప్రజలకు మెరుగైన సేవలు అందించాలని మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. శుక్రవారం జిల్లాలోని దండేపల్లి మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, జూనియర్ కళాశాలను మండల తహసిల్దార్ రోహిత్ దేశ్ పాండే, మండల పరిషత్ అభివృద్ధి అధికారి ప్రసాద్ లతో కలిసి సందర్శించి కళాశాల భవన నిర్మాణ పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ అసంపూర్తిగా ఉన్న భవన నిర్మాణ పనులను టెండర్ ప్రక్రియ ద్వారా పూర్తి చేసేందుకు చర్యలు తీసుకోవాలని, పనులను త్వరితగతిన పూర్తిచేసి జూనియర్ కళాశాలకు భవనాన్ని అందుబాటులోకి తీసుకురావాలని అధికారులకు సూచించారు. కళాశాలలో విద్యార్థుల సంఖ్యను పెంచేందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని తెలిపారు. జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను సందర్శించి 10వ తరగతి విద్యార్థులకు స్వయంగా గణిత పాఠ్యాంశాలను బోధించి, విద్యార్థుల అభ్యసన స్థాయిని పరిశీలించారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించి ఆసుపత్రిలోని వార్డులు, రిజిస్టర్లు, పడకలు, రోగులకు అందుతున్న వైద్య సేవలను పరిశీలించారు. ప్రభుత్వ ఆసుపత్రిలో ప్రసవాల సంఖ్య, ప్రైవేట్ ఆసుపత్రులలో ప్రసవాలు చేయించుకోవడానికి గల కారణాలను వైద్యులను అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వ ఆసుపత్రులలో మెరుగైన వైద్య సేవలు అందించి గర్భిణులు ప్రభుత్వ వైద్య సేవలను వినియోగించుకునేలా అవగాహన కల్పించాలని తెలిపారు. వైద్యులు, సిబ్బంది విధుల పట్ల సమయపాలన పాటిస్తూ ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలని, అవసరమైన మందులను అందుబాటులో ఉంచుకోవాలని తెలిపారు. మండల తహశీల్దార్ కార్యాలయాన్ని సందర్శించి భూ భారతి, రెవెన్యూ సంబంధిత పెండింగ్ దరఖాస్తుల పరిష్కారంపై తహసిల్దార్‌ను వివరాలు అడిగి తెలుసుకున్నారు. మండలంలో ఇందిరమ్మ ఇండ్ల పురోగతిపై మండల పరిషత్ అభివృద్ధి అధికారిని వివరాలు అడిగి నిర్మాణ పనులు వేగవంతం చేసేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. అనంతరం జన్నారం మండల కేంద్రంలోని గిరిజన సంక్షేమ బాలుర ఆశ్రమ పాఠశాలను సందర్శించి నిర్మాణంలో ఉన్న ప్రహరీ గోడ పనులను పరిశీలించి త్వరితగతిన పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. పాఠశాలలో విద్యార్థుల హాజరు, విద్యార్థుల సంఖ్య, వారికి అందిస్తున్న సౌకర్యాలు, భోజన మెనూ అమలును పరిశీలించారు. విద్యార్థులకు నిర్ణీత మెనూ ప్రకారం నాణ్యమైన భోజనం అందించాలని సూచించారు. కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయాన్ని సందర్శించి నిర్మాణంలో ఉన్న అదనపు గదుల పనులను పరిశీలించారు. పనులు దాదాపు పూర్తయ్యే దశలో ఉన్నందున మిగిలిన పనులను త్వరితగతిన పూర్తి చేసి అందుబాటులోకి తీసుకురావాలని తెలిపారు. విద్యార్థినులకు మెనూ ప్రకారం సకాలంలో పోషక విలువలు కలిగిన ఆహారాన్ని అందించాలని, విద్యార్థుల ఆరోగ్య పట్ల శ్రద్ధ వహించాలని తెలిపారు. నిర్మాణంలో ఉన్న భోజనశాల పనులను త్వరగా పూర్తి చేయాలని ఆదేశించారు. మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించి వైద్య సేవలు, రోగులకు అందుతున్న చికిత్స, ఆసుపత్రి నిర్వహణను పరిశీలించారు. జిల్లాలో డెంగ్యూ కేసులు నమోదైన గ్రామాల వివరాలను సేకరించి, సంబంధిత ప్రాంతాలలో నీటి నమూనాలను పరీక్షించాలని వైద్యాధికారులను ఆదేశించారు. దోమల వృద్ధికి కారణమయ్యే నీటి నిల్వలను గుర్తించి నివారణ చర్యలు చేపట్టాలని సూచించారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో వారానికొకసారి / కనీసం నెలకు ఒకసారి ప్రత్యేక పారిశుధ్య కార్యక్రమాలు చేపట్టాలని తెలిపారు. మండల తహసిల్దార్ కార్యాలయాన్ని సందర్శించి తహసిల్దార్ జి. బక్కయ్య, మండల పరిషత్ అభివృద్ధి అధికారి ఉమర్ షరీఫ్ లతో కలిసి భూ భారతి దరఖాస్తుల పరిష్కారం, పెండింగ్ రెవెన్యూ సమస్యలపై అడిగి తెలుసుకున్నారు. మండల పరిషత్ అభివృద్ధి అధికారులతో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ పురోగతి, వివిధ దశలలో ఉన్న ఇండ్ల వివరాలు, పారిశుధ్య కార్యక్రమాల అమలుపై సమీక్షించారు. ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులతో ఇండ్ల నిర్మాణానికి ప్రభుత్వం ఉచితంగా ఇసుకను అందిస్తుందని, ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని నిబంధనల ప్రకారం నిర్ణీత విస్తీర్ణంలో ఇండ్లు నిర్మించుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.



## 1930 ఆకారంలో స్కూల్ బ్యాగులు.. సైబర్ నేరాలపై విద్యార్థుల వినూత్న అవగాహన

**కోరుట్ల అక్టోబర్ 30 ప్రజాతీర్పు**

పీఎం శ్రీ పాఠశాలలో సైబర్ క్రైమ్‌పై ప్రత్యేక కార్యక్రమం. కోరుట్ల: నేషనల్ సైబర్ సెక్యూరిటీ అవేర్‌నెస్ మంత్ సందర్భంగా కోరుట్ల పట్టణంలోని పీఎం శ్రీ జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో విద్యార్థులు వినూత్న రీతిలో సైబర్ నేరాలపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా పాఠశాల విద్యార్థులు తమ స్కూల్ బ్యాగులను నేలపై 1930 ఆకారంలో అమర్చి సైబర్ నేరాల పట్ల ప్రజలకు, తోటి విద్యార్థులకు అవగాహన కల్పించారు. సైబర్ మోసాలకు గురైనప్పుడు వెంటనే 1930 టోల్‌ఫ్రీ నంబర్‌కు ఫోన్ చేసి ఫిర్యాదు చేయాలని ఈ కార్యక్రమం ద్వారా సందేశాన్ని అందించారు.ఈ కార్యక్రమానికి సైబర్ అంబాసిడర్ చంద నాగరాజు, ఆర్ట్ టీచర్ పిస్కా వేణు, కే. శ్రీనివాస్ తదితరులు మార్గదర్శనం చేస్తూ విద్యార్థులను ప్రోత్సహించారు. విద్యార్థులు వినూత్నంగా చేపట్టిన ఈ కార్యక్రమాన్ని పాఠశాల ఇన్‌చార్జి ప్రధానోపాధ్యాయులు చావ్లా లక్ష్మీనారాయణ అభినందించారు.సైబర్ నేరాల పట్ల ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండాలని, ఆన్‌లైన్ మోసాల బారిన పడకుండా జాగ్రత్తలు పాటించాలని ఈ కార్యక్రమం ద్వారా విద్యార్థులు సందేశాన్ని అందించారు.



## డీసీసీ అధ్యక్షుడుసంగీతం శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఛలో ఢిల్లీ బస్సు యాత్ర ప్రారంభం

### ఎన్నికల కమిషనర్ జ్ఞానేశ్ కుమార్ వెంటనే రాజీనామా చేయాలి

**(బుగ్గ కృష్ణమూర్తి, ప్రజా తీర్పు సిరిసిల్ల ) అక్టోబర్ 30**

సర్ ప్రక్రియను అడ్డం పెట్టుకుని బీజేపీ ప్రభుత్వానికి అనుకూలంగా ఓట్ల చోరికి పాల్పడుతున్న ప్రధాన ఎన్నికల కమిషనర్ జ్ఞానేశ్ కుమార్ వెంటనేరాజీనామా చేయాలని డిమాండ్ చేస్తూ,నవంబర్ 1న ఢిల్లీలోని రామ్‌లీలా మైదానంలో జరిగే ఇండియా కూటమి నిరసన ర్యాలీని విజయవంతం చేసేందుకు రాజన్న సిరిసిల్ల లో ఛలో ఢిల్లీ బస్సు యాత్రను డీసీసీ జిల్లా అధ్యక్షులు సంగీతం శ్రీనివాస్ జెండా ఊపి, శుక్రవారం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ముస్తాబాద్ మండల అధ్యక్షులు గజ్జెల రాజు, వీర్ణపెల్లి మండల అధ్యక్షులు సంతోష్, బోయినపల్లి మండల అధ్యక్షులు సూవీన్, సెస్ డైరెక్టర్ సుధాకర్, తంగళ్ళపల్లి ఎస్సీసెల్ మండలం అధ్యక్షులు నాగరాజు, కిసాన్ సెల్ జిల్లా ఉపాధ్యక్షుడుమర్రి శ్రీనివాస్ రెడ్డి, ఎన్ ఎస్ యు ఐ జిల్లా అధ్యక్షులు దుద్దెడ భాను, మాజీ ఏఎంసి చెర్మెన్ రాములు నాయక్ తదితరులు పాల్గొని సుమారు 40మందికి పైగా ఢిల్లీకి బస్సులో బయలుదేరారు.



## పోలీస్ అమరవీరుల సంస్మరణలో మెగా రక్తదాన శిబిరం

**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, భూక్య సందీప్ ప్రజాతీర్పు ప్రతినిధి) అక్టోబర్ 30**

పోలీస్ అమరవీరుల సంస్మరణోత్సవాల్లో భాగంగా శుక్రవారం కొత్తగూడెం క్లబ్‌లో మెగా రక్తదాన శిబిరాన్ని నిర్వహించారు. కొత్తగూడెం డీఎస్పీ ఆదినారాయణ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమానికి జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఐపీఎస్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ పోలీస్ అమరవీరుల త్యాగాలను స్మరించుకుంటూ, వారి సేవలను ప్రజలకు తెలియజేసే ఉద్దేశంతో జిల్లా వ్యాప్తంగా వివిధ కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఇందులో భాగంగా సైకిల్ ర్యాలీ, బైక్ ర్యాలీ, వ్యాసరచన పోటీలు, ఓపెన్ హౌస్ కార్యక్రమాలతో పాటు అన్ని సబ్ డివిజన్ల పరిధిలో రక్తదాన శిబిరాలను ఏర్పాటు చేసినట్లు వివరించారు. రక్తదానం చేయడం వల్ల అనేక మంది ప్రాణాలను కాపాడే అవకాశం ఉంటుందని, అత్యవసర సమయాల్లో రక్తం అవసరమైన వారికి రక్తదాతలు అండగా నిలుస్తారని పేర్కొన్నారు. ప్రతి ఒక్కరూ స్వచ్ఛందంగా రక్తదానం చేసేందుకు ముందుకు రావాలని పిలుపునిచ్చారు. రక్తదానం సమాజానికి అందించే గొప్ప సేవ అని, రక్తదానం ప్రాణదానంతో సమానమని తెలిపారు. ఈ మెగా రక్తదాన శిబిరంలో విద్యార్థులు, యువకులు, మహిళలు, రాజకీయ ప్రముఖులు, పోలీస్ అధికారులు, సిబ్బంది, దివ్యాంగులు తదితరులు స్వచ్ఛందంగా పాల్గొని రక్తదానం చేశారు. రక్తదానం చేసిన వారిని ఎస్పీ అభినందించి ప్రశంసాపత్రాలను అందజేశారు. అనంతరం రక్తదాతలకు పండ్లు, పండ్ల రసాలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ తుకారం నాయక్, కొత్తగూడెం డీఎస్పీ ఆదినారాయణ, డీసీఆర్‌బీ డీఎస్పీ మల్లయ్య స్వామి, ఏఆర్ డీఎస్పీ సత్యనారాయణ, సీఐలు వెంకటేశ్వర్లు, శ్రీలక్ష్మి, జితేందర్, యాసిన్, ఇంద్రసేనారెడ్డి, కరుణాకర్, నరేష్, ఆర్ఐలు రవి, లాల్‌బాబు, కృష్ణారావు, పోలీస్ అధికారులు, సిబ్బంది, వైద్యాధికారులు, వైద్య సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

## జనవరి 25 నుంచి దేశవ్యాప్త జనగణన

దేశవ్యాప్తంగా 2027 జనవరి 25 నుంచి ఫిబ్రవరి 28 వరకు జనగణన నిర్వహించనున్నట్లు కేంద్ర ప్రభుత్వం వెల్లడించింది. ఎన్నికలు జరగనున్న రాష్ట్రాలు, మంచు ప్రభావిత ప్రాంతాలకు ఈ షెడ్యూల్ నుంచి మినహాయింపు ఇచ్చారు. జనగణనకు 2027 మార్చి 1 అర్ధరాత్రి 12 గంటలను ప్రామాణిక తేదీగా నిర్ణయించారు. రిజిస్ట్రార్ జనరల్, జనగణన కమిషనర్ మృతుంజయ్ కుమార్ నారాయణ్ జారీ చేసిన అధికారిక నోటిఫికేషన్ ప్రకారం.. మణిపూర్ (తదుపరి ప్రకటన వెలువడే వరకు), గోవా, ఉత్తరప్రదేశ్, పంజాబ్, ఉత్తరాఖండ్, లద్దాఖ్‌తోపాటు హిమాచల్ ప్రదేశ్, జమ్ముకశ్మీర్‌లోని మంచు ప్రభావిత ప్రాంతాలు మినహా మిగిలిన రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాల్లో జనవరి 25 నుంచి ఫిబ్రవరి 28 వరకు జనగణన చేపడుతారు.



# సాగు భూమి సంరక్షణపై రైతులకు అవగాహన


- యాసంగిలో వరికి బదులుగా అపరాల సాగుకు మొగ్గు చూపాలి: మండల వ్యవసాయ అధికారి నాగమణి

**కోరుట్ల అక్టోబర్ 30 ప్రజాతీర్పు**

మండలంలోనిసంగెం గ్రామంలో నేడు సాగు భూమి సంరక్షణ (ఖేత్ బచావో అభియాన్) కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మండల వ్యవసాయ అధికారి నాగమణి మాట్లాడుతూ సాగు భూమిని ఏ విధంగా సంరక్షించుకోవాలి, భూసారాన్ని ఎలా పెంపొందించుకోవాలి అనే అంశాలపై రైతులకు అవగాహన కల్పించారు.యాసంగి సీజన్‌లో వరి పంట సాగుకు అవసరమైన నీటి వనరులు సరిపోని పరిస్థితుల దృష్ట్యా రైతులు వరి సాగుకు బదులుగా అపరాల పంటల సాగుపై దృష్టి సారించాలని సూచించారు. ప్రభుత్వం సబ్సిడీపై మినుముల విత్తనాలను అందుబాటులో ఉంచిందని, రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్, ఉపసర్పంచ్‌తో పాటు పలువురు రైతులు పాల్గొన్నారు.

# బీఆర్ఎస్ అధిష్ఠానం పిలుపు కోసం ఎదురుచూస్తున్నా: అక్బర్

**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, అక్టోబర్ 30 ప్రజా తీర్పు**



కొత్తగూడెం నవభారత్ ప్రాంతానికి చెందిన అక్బర్ తన రాజకీయ భవిష్యత్తుపై ఆసక్తికరమైన వ్యాఖ్యలు చేశారు. గతంలో బీఆర్ఎస్ పార్టీలో ఎన్నో సంవత్సరాల పాటు కొనసాగుతూ పార్టీ అభివృద్ధికి కృషి చేశానని, పార్టీ కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొన్నానని తెలిపారు. అయితే కొన్ని కారణాల వల్ల తనను పార్టీ నుంచి సస్పెండ్ చేసినట్లు వెల్లడించారు. పార్టీ కోసం తాను చేసిన సేవలను, తన రాజకీయ అనుభవాన్ని అధిష్ఠానం గుర్తించాలని అక్బర్ కోరారు. ప్రస్తుతం మరో రాజకీయ పార్టీ నుంచి తనకు ఆహ్వానం అందిందని, ఆ పార్టీలో చేరాలని కోరుతున్నారని తెలిపారు. అయినప్పటికీ గతంలో పనిచేసిన బీఆర్ఎస్ పార్టీపై తనకు ప్రత్యేక అనుబంధం ఉందని పేర్కొన్నారు. బీఆర్ఎస్ అధిష్ఠానం తనను సంప్రదించి తిరిగి పార్టీలోకి ఆహ్వానిస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. నవభారత్ ప్రాంతంతో పాటు పరిసర ప్రాంతాల్లో ముస్లిం సామాజిక వర్గానికి చెందిన పలువురితో తనకు పరిచయాలు, సంబంధాలు ఉన్నాయని తెలిపారు. తన సామాజిక పరిచయాలు, రాజకీయ అనుభవాన్ని పార్టీ నాయకత్వం పరిగణనలోకి తీసుకోవాలని కోరారు. పార్టీ నాయకత్వం తన విషయాన్ని పరిశీలించి పిలిచి మాట్లాడాలని, తిరిగి పార్టీలోకి చేర్చుకునే అంశంపై సానుకూలంగా స్పందించాలని అక్బర్ విజ్ఞప్తి చేశారు. అధిష్ఠానం నుంచి వచ్చే స్పందనను బట్టి తన రాజకీయ భవిష్యత్తుపై త్వరలో తుది నిర్ణయం తీసుకుంటానని వెల్లడించారు.

# మా ఆత్మీయ ఆహ్వానము మాజీ మంత్రి వనమా వెంకటేశ్వర్లు

**(భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, భూక్య సందీప్ ప్రజాతీర్పు ప్రతినిధి) అక్టోబర్ 30**



నవంబర్ 1 తేదీన పుట్టినరోజు వేడుకలు జరుపుకుంటున్నటువంటి మాజీ మంత్రి వనమా వెంకటేశ్వరరావు పుట్టినరోజు వేడుకలకు కులమతాలకు అతీతంగా, పార్టీలకు అతీతంగా, మీడియా ప్రతినిధులు కూడా ప్రతి ఒక్కరు విచ్చేసి వారి జన్మదిన వేడుకలో పాల్గొనాల్సిందిగా కోరుతున్నారు. అదేవిధంగా తన రాజకీయ ప్రస్తావన ఇప్పటికీ 50 సంవత్సరాలు పూర్తి చేసినట్లు వెంకటేశ్వరరావు ప్రస్తావించారు. ఈ 50 సంవత్సరాల రాజకీయ ప్రయాణంలో నియోజకవర్గ ప్రజలకు తెలంగాణ రాష్ట్ర ప్రజలకు నన్ను ఎంతో ఆదరించారని నా రాజకీయ ముందడుగు ఎంతో తోడుపడ్డారని నియోజకవర్గ ప్రజలకు నాకు ఎంతో మంచి అనుబంధం ఉందని ఈ సమావేశంలో వనమా వెంకటేశ్వరరావు ప్రస్తావించారు.



# అమృత్ 2.0 పనులను పరిశీలించిన అసిస్టెంట్ డైరెక్టర్ రాజేశ్వర్

**సిద్దిపేట జిల్లా అక్టోబర్30 ప్రజా తీర్పు**

అమృత్ 2.0 పథకం ద్వారా సిద్దిపేట పట్టణంలో చేపడుతున్న తాగునీటి సరఫరా అభివృద్ధి పనులను కమిషనర్ మరియు సంచాలకులు పురపాలక పరిపాలన కార్యాలయం అసిస్టెంట్ డైరెక్టర్ రాజేశ్వర్ , మున్సిపల్ కమిషనర్ మల్లికార్జున్ తో పట్టణంలో జరుగుతున్న పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా తొలుత పట్టణంలోని ఎర్రచెరువు వద్ద చేపట్టిన పనులను పరిశీలించారు. అనంతరం గాడిచెర్లపల్లిలో పట్టణ ప్రజల తాగునీటి అవసరాలను తీర్చేందుకు నిర్మిస్తున్నటువంటి వాటర్ ట్యాంక్ పనులను పర్యవేక్షించారు. పనుల్లో వేగం పెంచి, నిర్ణీత గడువులోగా పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని సంబంధిత అధికారులను అసిస్టెంట్ డైరెక్టర్ రాజేశ్వర్ ఆదేశించారు. అనంతరం పటేల్ నగర్ కాలనీ ప్రజలకు తాగునీటిని అందించేందుకు అమృత్ 2.0 పథకం కింద చేపడుతున్న పైప్‌లైన్ నిర్మాణ పనులను పరిశీలించారు. ప్రజలకు మెరుగైన తాగునీటి సౌకర్యాలు కల్పించే లక్ష్యంతో చేపడుతున్న పనులను నాణ్యతా ప్రమాణాలు పాటిస్తూ, సకాలంలో పూర్తి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పబ్లిక్ హెల్త్ డి.ఈ మహేష్, మున్సిపల్ ఏ.ఈ పృథ్వి తదితరులు పాల్గొన్నారు.

# ఎలినిన్ తో వచ్చిన కరువు కాదు ఇది కాంగ్రెస్ తెచ్చిన కరువు : కొండూరు రవీందర్ రావు

**(బుగ్గ కృష్ణమూర్తి శర్మ ప్రజాతీర్పు సిరిసిల్ల )**

**అక్టోబర్ 30**




కాంగ్రెస్ అంటేనే కరువు అని రాష్ట్రంలో ఎలినో ప్రభావాన్ని ఎదుర్కోవాల్సిన ప్రభుత్వమే చేతులెత్తేసే విధంగా మాట్లాడడం దురదృష్టకరమని బిఆర్ ఎస్ నేతలు అన్నారు.సిరిసిల్ల తెలంగాణ భవన్ లో న్యాప్స్ కాబ్ చైర్మన్ కొండూరు రవీందర్ రావు, బిఆర్ ఎస్ పార్టీ రాష్ట్ర ప్రధానకార్యదర్శి గూడూరి ప్రవీణ్ మాట్లాడారు.ఇది... ఎల్ నీ నో తో వచ్చిన కరువు కాదు..కాంగ్రెస్ తెచ్చిన కరువు అని వారు విమర్శించారు. రైతులను కడుపు లో పెట్టుకుని . రైతులకు సాగు నీరు ఇచ్చి రైతు బంధు,రైతు భీమా ఇచ్చి, పంటలను కొని రైతులకు అండగా నిలిచిన ఘనత కెసిఆర్ ది అని అన్నారు. రాష్ట్రంలో తుక్లక్ పాలన చేస్తున్న రేవంత్ రెడ్డి.. కేసీఆర్ పాలన లో కరెంట్ ఎట్లా ఉన్నది...? మీ కాంగ్రెస్ పాలనలో కరెంట్ ఎట్లా ఉన్నదో గ్రామాల్లో రైతులు,ప్రజలు చెపుతారు. కెసిఆర్, కేటీఆర్ పై విప్ ఆది శ్రీనివాస్ నిరాధారమైన ఆరోపణలు చేయడం మానుకోవాలని సూచించారు. కేసీఆర్ కేటీఆర్ ల పై విమర్శించే స్థాయి నీకు లేదని హెచ్చరిక జారీ చేశారు. కూటిలో రాయి తీయనోడు...ఏట్లో రాయి తీస్తాడా? అన్నట్టు ఆది శ్రీనివాస్ వ్యవహారం ఉందని ఎద్దేవా చేశారునీ నియోజక వర్గం వేములవాడ లో కరువు ఉన్నదా? లేదా? ప్రజలను అడుగుతే చెపుతారన్నారు. చేతనైతే ..వేములవాడ ఆలయాన్ని యాదాద్రి ఆలయం తరహా లో రాజన్న ఆలయాన్ని దమ్ముంటే నిర్మించు సిమెంట్తో కాదు శిలలతో కట్టాలి.. కమిషన్ ల తో ఆలయ నిర్మాణం చేస్తున్నారు..అబద్ధపు మాటలు చెప్పి..పబ్బం గడుపుతున్నావ్ అని విమర్శించారు. ఇప్పటికైన ఇచ్చిన హామీలు అమలు చేయాలని, లేనియెడల ప్రజా క్షేత్రం లో గుణపాఠం తప్పదని హెచ్చరించారు. ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ మాటలు హాస్యాస్పదంగా ఉన్నవని ఎద్దావచేశారు వరి వేయొద్దని రైతుల నుంచి సెల్ఫ్ డిక్లరేషన్ అడగడం ఇప్పటి వరకు ఎక్కడచూడలేదు రైతులకు సర్కార్ ఏం చేసిందో ఆత్మ విమర్శ చేసుకోవాలని స్పష్టం చేశారు. కన్నెపల్లి నుంచి నీటి ఎత్తి పోయకుండా .. కిందకు నీళ్లు పోతుంటే చోద్యం చేస్తున్నారని విమర్శించారు. కేసీఆర్,కేటీఆర్ లను తిట్టడమే విప్ ఆది శ్రీనివాస్ పని పెట్టుకున్నాడు.రేవంత్ రెడ్డి మెప్పు కోసం ఆరాట పడుతున్నాడని అన్నారు. అన్ని రంగాలకు హాలిడే, ఆంక్షలు పెట్టిన కాంగ్రెస్ సర్కార్ బేకార్ మాటలు బంద్ చేసి, రైతులకి ఏ విధంగా న్యాయం చేయాలి..? ఏం చేయాలో? ఏ విధంగా ఆదుకోవాలో పునరాలోచించి ముందడుగు వేయాలని అన్నారు, మూసి సుందరికరణ తొందరెందుకు? ప్రజాధనం వృథా చేయకుండా రైతుల్ని ఆదుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.. ప్రజా శ్రేయస్సు కోసం ప్రభుత్వం పాటు పడాలని లాభ నష్టాలు గురించి ఆలోచించవద్దనీ ఇప్పటికైన విమర్శలు మానుకుని, రైతాంగాన్ని ఆదుకోవాలని కోరారు. ఈ సమావేశం లో జిల్లా అధ్యక్షులు తోట ఆగయ్య పట్టణ అధ్యక్షుడు జిందం చక్రపాణి, న్యాలకొండ రాఘవ రెడ్డి, కుంబాల మల్లారెడ్డి, మున్సిపల్ వైస్ చైర్మన్ దార్ల సందీప్,సింగిల్ విండో చైర్మన్ లు బండి దేవదాస్ గౌడ్, గుండారపు కృష్ణారెడ్డి,అన్ని మండలాల అధ్యక్షులు, కౌన్సిలర్లు,బి ఆర్ ఎస్ పార్టీ నేతలు ఉన్నారు.




# ఖబడ్దార్.. దళిత నేతలపై తప్పుడు ఆరోపణలు చేస్తే సహించేది లేదు!

- బాసర ట్రిపుల్ ఐటీ వీసీ గోవర్ధన్‌పై ఆరోపణలను తీవ్రంగా ఖండిస్తున్నాం.
- దళిత అధికారులను కావాలనే బద్నాం చేస్తున్నారని ఆగ్రహం
- తెలంగాణ మాదిగ జేఏసీ.
- రాష్ట్ర అధికార ప్రతినిధి ఎర్రబెల్లి కృష్ణ మాదిగ హెచ్చరిక.

**మేడిపల్లి, అక్టోబర్ 30 ప్రజాతీర్పు:**

దళిత సామాజిక వర్గానికి చెందిన ఉన్నతాధికారులను లక్ష్యంగా చేసుకుని ఉద్దేశపూర్వకంగా తప్పుడు ఆరోపణలు చేస్తే సహించేది లేదని తెలంగాణ మాదిగ జేఏసీ రాష్ట్ర అధికార ప్రతినిధి ఎర్రబెల్లి కృష్ణ మాదిగ హెచ్చరించారు. బాసర రాజీవ్ గాంధీ యూనివర్సిటీ ఆఫ్ నాలెడ్జ్ టెక్నాలజీస్ (ఆర్జీయూకేటీ) వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ ఏ. గోవర్ధన్‌పై కొందరు చేస్తున్న ఆరోపణలను ఆయన తీవ్రంగా ఖండించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఎర్రబెల్లి కృష్ణ మాదిగ మాట్లాడుతూ.. సుదీర్ఘ విద్యా, పరిపాలనా అనుభవం కలిగిన ప్రముఖ విద్యావేత్త ప్రొఫెసర్ ఏ. గోవర్ధన్ బాసర ట్రిపుల్ ఐటీ అభివృద్ధికి విశేష కృషి చేస్తున్నారని పేర్కొన్నారు. విద్యార్థులకు అవసరమైన మౌలిక సదుపాయాల కల్పన, విద్యా ప్రమాణాల మెరుగుదల, విశ్వవిద్యాలయ అభివృద్ధికి నిధుల సమీకరణలో ఆయన కీలక పాత్ర పోషిస్తున్నారని కొనియాడారు. అలాంటి వ్యక్తిని కొందరు తమ వ్యక్తిగత ప్రచారం కోసం లక్ష్యంగా చేసుకుని పత్రికలు, సామాజిక మాధ్యమాల ద్వారా బద్నాం చేసేందుకు ప్రయత్నిస్తున్నారని ఆరోపించారు. వీసీపై చేస్తున్న ఆరోపణల వెనుక కుట్రలు ఉన్నాయని అనుమానం వ్యక్తం చేశారు. ఆధారాలు లేకుండా వ్యక్తుల ప్రతిష్ఠను దెబ్బతీసే ప్రయత్నాలు చేయడం సరైన పద్ధతి కాదన్నారు. అదేవిధంగా విశ్వవిద్యాలయంలో ఓఎస్డీగా విధులు నిర్వహిస్తున్న మురళీ దర్శన్‌ను సైతం కొందరు ఉద్దేశపూర్వకంగా ఇబ్బందులకు గురిచేస్తున్నారని ఆరోపించారు. దళిత సామాజిక వర్గానికి చెందిన వ్యక్తులు ఉన్నత పదవుల్లో కొనసాగడాన్ని జీర్ణించుకోలేకనే ఇటువంటి దుష్ప్రచారాలకు పాల్పడుతున్నారనే అనుమానం వ్యక్తం చేశారు. దళితుల ఎదుగుదలను అడ్డుకుంటే ఊరుకునేది లేదు,దళితులు ఉన్నత విద్యారంగంలో కీలక పదవులు చేపట్టి సమర్థవంతంగా బాధ్యతలు నిర్వహిస్తుంటే వారిని ప్రోత్సహించాల్సింది పోయి, నిరాధార ఆరోపణలతో అప్రతిష్ఠపాలు చేయడం దురదృష్టకరమని ఎర్రబెల్లి కృష్ణ మాదిగ అన్నారు. ప్రొఫెసర్ గోవర్ధన్, ఓఎస్డీ మురళీ దర్శన్‌లపై జరుగుతున్నట్లు చెబుతున్న దుష్ప్రచారాన్ని తక్షణమే నిలిపివేయాలని డిమాండ్ చేశారు.వాస్తవాలను తెలుసుకోకుండా ఆరోపణలు చేయడం మానుకోవాలని, ఎవరైనా ఉద్దేశపూర్వకంగా దళిత అధికారుల ప్రతిష్ఠను దెబ్బతీసేందుకు ప్రయత్నిస్తే ప్రజాస్వామ్యబద్ధంగా, చట్టపరంగా ఎదుర్కొంటామని హెచ్చరించారు. దళితుల ఆత్మగౌరవాన్ని కాపాడేందుకు తెలంగాణ మాదిగ జేఏసీ ఎల్లప్పుడూ ముందుంటుందని స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో ఎర్రబెల్లి కృష్ణ మాదిగతో పాటు బైరపాక సిద్ధేశ్వర్ మాదిగ, గంగారం అంజయ్య మాదిగ, గ్రేటర్ హైదరాబాద్ బహుజన విద్యార్థి సంఘం అధ్యక్షుడు మారపాక సతీష్ కుమార్, చిప్పలపల్లి మల్లేష్, మైనార్టీ సెల్ మల్కాజిగిరి మున్సిపల్ అధ్యక్షుడు జాబేర్ తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ రక్షణ సేన ఎల్లారెడ్డిపేట మండల నూతన కమిటీ ఎన్నిక

**మండల అధ్యక్షుడిగా భాస్కర్ గౌడ్..**

**మహిళా అధ్యక్షురాలిగా కులేరి మౌనిక.**

**ఎల్లారెడ్డిపేట, ప్రజాతీర్పు ఆక్టోబర్ 30**



తెలంగాణ రక్షణ సేన పార్టీని క్షేత్రస్థాయిలో బలోపేతం చేయడమే లక్ష్యంగా ఎల్లారెడ్డిపేట మండల నూతన కమిటీలను పార్టీ అధినేత కవిత శుక్రవారం ప్రకటించినట్లు సిరిసిల్ల అసెంబ్లీ నియోజకవర్గ ఇన్‌చార్జి మజీద్ తెలిపారు. మండల, మహిళా, ముస్లిం మైనారిటీ విభాగాలకు సంబంధించి నూతన కార్యవర్గాలను నియమించి నాయకులకు వివిధ బాధ్యతలు అప్పగించినట్లు వెల్లడించారు.

### మండల ప్రధాన కార్యవర్గం.

మండల అధ్యక్షుడిగా కదిరే భాస్కర్ గౌడ్, ప్రధాన కార్యదర్శిగా కోడిముంజ బాబు, ఆర్గనైజింగ్ కార్యదర్శిగా బొమ్మనవేని పరుశరాములు, కోశాధికారిగా బైరి రాజేష్, ప్రెస్ రిలేషన్ అధికారిగా మారేపు భూశంకర్ నియమితులయ్యారు. అధికార ప్రతినిధులుగా మహమ్మద్ మహబూబ్ అలీ, పంజారి ప్రతిభ, భూపతిని ఎంపిక చేశారు. జాయింట్ సెక్రటరీలుగా సయ్యద్ లాల్ మహమ్మద్, బైరి సంధ్య, ఓర్సు అశోక్, బాయికాడి ఆంజనేయులుకు బాధ్యతలు అప్పగించారు.

### మహిళా మండల కమిటీ.

మహిళా మండల అధ్యక్షురాలిగా కుల్లేరి మౌనిక, ప్రధాన కార్యదర్శిగా షేక్ షబానా, ఆర్గనైజింగ్ కార్యదర్శిగా రేణు యాదవ్, కోశాధికారిగా లక్ష్మీ, ప్రెస్ రిలేషన్ అధికారిగా కుల్లేరి దీప్తికుమార్ నియమితులయ్యారు. జాయింట్ సెక్రటరీలుగా పుష్పలత, లాస్య, మహేశ్వరి, రజిత, అధికార ప్రతినిధిగా అమూల్య ఎంపికయ్యారు. కమిటీ సభ్యులుగా కవిత, సంగీత, లావణ్యలను నియమించారు.

### ముస్లిం మైనారిటీ వింగ్ కమిటీ.

మండల అధ్యక్షుడిగా సయ్యద్ హాజీబాబా, ప్రధాన కార్యదర్శిగా మొహమ్మద్ షాదుల్, ఆర్గనైజింగ్ కార్యదర్శిగా షేక్ పున్ను, ప్రెస్ రిలేషన్ అధికారిగా సయ్యద్ షరీఫ్, కోశాధికారిగా షేక్ బషీర్ నియమితులయ్యారు. జాయింట్ సెక్రటరీలుగా మొహమ్మద్ ఇబ్రహీం, షేక్ సమీర్, షేక్ గౌస్, సయ్యద్ మహ్వీన్, అధికార ప్రతినిధులుగా షేక్ మౌలానా, షహానా అజ్మీ ఎంపికయ్యారు. కమిటీ సభ్యులుగా రష్మ అంజుమ్, సమీనా బేగం, మొహమ్మద్ అంకూస్, సయ్యద్ సాబీర్, మొహమ్మద్ తాహెర్, షేక్ జహంగీర్, మొహమ్మద్ మెహబూబ్, అబ్దుల్ రహీమ్, సయ్యద్ షాదాబ్ తదితరులకు అవకాశం కల్పించారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన నాయకులు మాట్లాడుతూ పార్టీ అధినేత కవిత తమపై ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకుంటామని తెలిపారు. ఎల్లారెడ్డిపేట మండలంలో తెలంగాణ రక్షణ సేన పార్టీని మరింత బలోపేతం చేస్తూ, ప్రజా సమస్యల పరిష్కారం కోసం నిరంతరం కృషి చేస్తామని పేర్కొన్నారు. తమ నియామకానికి సహకరించిన పార్టీ అధినేత కవితక్కకు, సిరిసిల్ల అసెంబ్లీ నియోజకవర్గ ఇన్‌చార్జి మజీద్‌కు కృతజ్ఞతలు తెలిపారు. నూతన కమిటీలకు పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు అభినందనలు తెలియజేశారు.

# సిద్దిపేట వెంకటేశ్వర స్వామి ఆలయ భూముల కబ్జాపై విచారణ జరిపించాలి

- సీఎం రేవంత్ రెడ్డికి శ్రీనివాస సేవా సమితి, దేవాలయ ఆస్తుల పరిరక్షణ సమితి నాయకులజిల్లా శ్రీనివాస్ డిమాండ్.

**సిద్దిపేటజిల్లా అక్టోబర్ 30 ప్రజా తీర్పు**

సిద్దిపేటలోని శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయానికి కేటాయించిన ఉద్యానవన స్థలం అన్యాక్రాంతమైందని శ్రీనివాస సేవా సమితి అధ్యక్షుడు జిల్లా శ్రీనివాస్, దేవాలయ ఆస్తుల పరిరక్షణ సమితి నాయకుడు ఉడుత మల్లేశం యాదవ్ ఆరోపించారు. ఆలయ భూముల పరిరక్షణకు ప్రభుత్వం తక్షణమే చర్యలు తీసుకోవాలని, ఈ వ్యవహారంపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సమగ్ర విచారణ జరిపించాలని వారు డిమాండ్ చేశారు. సిద్దిపేట టౌన్ ప్రెస్ క్లబ్‌లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ.. గతంలో బ్లాక్ ఆఫీస్ సమీపంలో శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయం పేరుతో ఐదు ఎకరాల భూమిని కేటాయించినట్లు తెలిపారు. అప్పటి ఎమ్మెల్యే మదన్‌మోహన్ సూచనల మేరకు, అప్పటి ఆర్డీవో వెంకట నరసయ్య ఐదు ఎకరాల అసైన్డ్ భూమిని ఆలయానికి కేటాయించినట్లు పేర్కొన్నారు. అయితే, సిద్దిపేట ప్రజలు, భక్తులు, దాతల సహకారంతోనే వెంకటేశ్వర స్వామి ఆలయ నిర్మాణం జరిగిందని వారు గుర్తుచేశారు. ఆలయం పేరుతో కేటాయించిన ఐదు ఎకరాల భూమి కేవలం ఒక సంవత్సరం మాత్రమే ఆలయం పేరు మీద కొనసాగిందని, అనంతరం ఆ భూమిని వ్యక్తిగతంగా తమ కుమారుల పేర్లకు మార్చుకున్నారని ఆరోపించారు. చివరకు ఆలయానికి కేవలం ఒక ఎకరం భూమి మాత్రమే మిగిల్చారని ఆవేదన వ్యక్తం చేశారు.



### అసైన్డ్ భూమి రిజిస్ట్రేషన్ ఎలా జరిగింది?

ఆలయానికి కేటాయించిన భూమికి సంబంధించిన పత్రాలు ఎలా వచ్చాయి? అసైన్డ్ భూమిని ఏ నిబంధనల ప్రకారం రిజిస్ట్రేషన్ చేశారు? ఐదు ఎకరాల భూమి నుంచి నాలుగు ఎకరాలు ఏ విధంగా చేతులు మారాయి? అనే అంశాలపై సమగ్ర విచారణ జరిపించాలని వారు ప్రభుత్వాన్ని కోరారు. భూమి బదలాయింపునకు సంబంధించిన రికార్డులను పరిశీలించి, వాస్తవాలను ప్రజలకు వెల్లడించాలని డిమాండ్ చేశారు. దేవాలయాలకు చెందిన భూములు, ఆస్తులు అన్యాక్రాంతమవుతున్నా ప్రశ్నించకుండా మౌనంగా ఉండటం సరికాదని అన్నారు. ఆలయ ఆస్తులను కాపాడలేని వారికి రాజకీయాల్లో పోటీ చేసే అర్హత లేదని వ్యాఖ్యానించారు. దేవాలయ భూములు, ఆస్తుల పరిరక్షణ కోసం సిద్దిపేటకు చెందిన అన్ని రాజకీయ పార్టీల నాయకులు, ప్రజలు, భక్తులు తమకు సహకరించాలని విజ్ఞప్తి చేశారు. ఈ సమావేశంలో దేవాలయ ఆస్తుల పరిరక్షణ సమితి నాయకులు సత్యం, వేణుతో పాటు పలువురు పాల్గొన్నారు.

# చలో ఢిల్లీ బయలుదేరిన కాంగ్రెస్ నాయకులు

**నర్సంపేట అక్టోబర్ 30 ప్రజా తీర్పు ప్రతినిధి**




కాంగ్రెస్ పార్టీ జాతీయ మాజీ అధ్యక్షుడు పార్లమెంటు ప్రతిపక్ష పార్టీ నేత రాహుల్ గాంధీ పిలుపుమేరకు నవంబర్ 1న ఢిల్లీలోని రామ్ లీలా మైదానంలో నిర్వహించు తనిపెట్టిన ర్యాలీకి నర్సంపేట నియోజకవర్గం నుండి కాంగ్రెస్ నాయకులు బయలుదేరడం జరిగింది. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు వేముల సాంబయ్య గౌడ్ కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యదర్శి చిట్యాల తిరుపతిరెడ్డి మాట్లాడుతూ దేశంలో ఓట్ చోరీ జరుగుతుందని పౌరుల హక్కులను హరించి జాతి మనుగడను దెబ్బతీయడంతో పాటు ప్రతిపక్ష పార్టీలను అణిచివేయడానికి నరేంద్ర మోడీ అమిత్ షా జ్ఞానేష్ కుమార్ లు కుట్ర చేస్తున్నారని ఈ కుట్రను తిప్పి కొట్టడంలో భాగంగా నవంబర్ 1న రామ్ లీలా మైదానంలో ర్యాలీ నిర్వహించడం జరుగుతుందని ఆ కార్యక్రమానికి నర్సంపేట శాసనసభ్యులు దొంతి మాధవ రెడ్డి సూచనల మేరకు నియోజకవర్గం నుండి 150 మంది ముఖ్య నాయకులు వివిధ ట్రైన్ల ద్వారా బయలుదేరుతున్నామని అన్నారు. ఈ ఈ కార్యక్రమంలో నల్లబెల్లి మండల అధ్యక్షులు మాలోతు చరణ్ సింగ్, నర్సంపేట కౌన్సిలర్ మాతృ రాథోడ్, పిఏసిఎస్ చైర్మన్ రఘుపతిరావు, నల్లవెల్లి మండలం సర్పంచుల పోరం అధ్యక్షులు ఇఫ్తార్ శేఖర్, నందిగామ సర్పంచ్ భాస్కర్ మాజీ ఎంపిటిసి రవీందర్ నర్సంపేట పట్టణ కమిటీ సభ్యులు తాళ్లపల్లి శ్రీనివాస్ గౌడ్, 22వ డివిజన్ అధ్యక్షులు కోయ్యడి కిరణ్ కుమార్,కాంగ్రెస్ పార్టీ నాయకులు దూలపల్లి రవీందర్ రావు, మనోహర్, తదితరులు పాల్గొన్నారు.



## పోలీస్ అమరవీరుల త్యాగాలకు ఘన నివాళి - రక్తదాన శిబిరంలో పాల్గొన్న డా. గోగుల రాణా ప్రతాప్ రెడ్డి

**నర్సంపేట అక్టోబర్ 30 ప్రజా తీర్పు ప్రతినిధి**

పోలీస్ అమరవీరుల సంస్మరణ వారోత్సవాల సందర్భంగా నర్సంపేట పట్టణంలోని సిటిజన్ క్లబ్‌లో ఈరోజు ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరం ఘనంగా జరిగింది. ఈ శిబిరంలో బీజేపీ వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి డాక్టర్ గోగుల రాణా ప్రతాప్ రెడ్డి పాల్గొన్నారు.ఆ ఈ సందర్భంగా రాణా ప్రతాప్ రెడ్డి ఆధ్వర్యంలో భారతీయ జనతా పార్టీ నాయకులు, యువకులు, సన్నిహితులు రక్త దానం చేయడం జరిగింది. ఈ సందర్భంగా లిడాక్టర్ . గోగుల రాణా ప్రతాప్ రెడ్డి మాట్లాడుతూ దేశ రక్షణ, శాంతి భద్రతల పరిరక్షణ కోసం ప్రాణాలర్పించిన పోలీస్ అమరవీరుల త్యాగం మరువలేనిది. వారి త్యాగాలను స్మరించుకుంటూ ఇలాంటి సేవా కార్యక్రమాలు నిర్వహించడం అభినందనీయం. రక్తదానం అనేది కేవలం సేవ మాత్రమే కాదు, ఆపదలో ఉన్న వారి ప్రాణాలను నిలబెట్టే మహత్తర మానవతా కార్యం. ప్రతి ఒక్కరూ స్వచ్ఛందంగా ముందుకు వచ్చి రక్తదానం చేయాలి అని పిలుపునిచ్చారు. పోలీస్ అమరవీరుల సేవలను కొనియాడుతూ వారికి ఘన నివాళులు అర్పించారు. ఈ రక్తదాన శిబిరం ద్వారా సమాజంలో సేవాభావం, మానవతా విలువలు మరింత పెంపొందాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పోలీస్ శాఖ అధికారులు, బీజేపీ నాయకులు, యువకులు పెద్ద ఎత్తున పాల్గొని రక్తదానం చేశారు.



## నూతన ఎంపీడీవోకు ఘన సన్మానం

**జమ్మికుంట అక్టోబర్ 30 ప్రజాతీర్పు**

ఇటీవల ఇల్లంతకుంట మండల ఎంపీడీవో గా బాధ్యతలు చేపట్టిన రాజీవ్ మల్హోత్ర ని శుక్రవారం సీతారామచంద్రస్వామి దేవస్థానం చైర్మన్ ఇంగిలే రామారావు ఇల్లంతకుంట గ్రామపంచాయతీలో మర్యాదపూర్వకంగా కలిసారు. ఎంపీడీవో ను శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా రామారావు మాట్లాడుతూ.. ఇల్లంతకుంట మండల అభివృద్ధి, గ్రామాల పురోగతి ప్రజా సమస్యల పరిష్కారం కోసం సమర్థవంతంగా పనిచేయాలని ఆకాంక్షించారు. ప్రజలకు మరింత మెరుగైన సేవలు అందిస్తూ తన పదవీ కాలాన్ని విజయవంతంగా నిర్వహించాలని శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ దార సురేష్, ధర్మకర్త గొడిశాల పరమేష్, గ్రామ కార్యదర్శి శ్రీనివాసరెడ్డి తదితరులు పాల్గొన్నారు.







**(వెగళం రాధాకిషన్ ప్రజాతీర్పు ఇల్లంతకుంట) అక్టోబర్ 30**

**మండలంలో రహదారుల వెంట చెట్లను నరికివేస్తున్నా మరియు వరి కొయ్య కాళ్ళు గడ్డి దగ్ధం చేస్తున్నా పట్టించుకోని అధికారులు క్షేత్రస్థాయిలో పర్యటించని వ్యవసాయ శాఖఅధికారులు**

## సర్దార్ పటేల్ చొరవతోనే హైదరాబాద్ సంస్థానం భారత్‌లో విలీనం

- జాతీయ ఐక్యతా దినోత్సవం సందర్భంగా తెలంగాణకు ప్రత్యేక చారిత్రక ప్రాధాన్యం

**(జక్కుల శ్రీకాంత్ ప్రజా తీర్పు ప్రతినిధి) అక్టోబర్ 30**



భారతదేశ తొలి ఉపప్రధాని, హోంమంత్రి సర్దార్ వల్లభాయ్ పటేల్ జయంతిని పురస్కరించుకుని ఏటా అక్టోబర్ 31న జాతీయ ఐక్యతా దినోత్సవం (రాష్ట్రీయ ఏక్తా దివస్) నిర్వహిస్తారు. దేశంలోని సంస్థానాలను భారత యూనియన్‌లో విలీనం చేయడంలో పటేల్ కీలక పాత్ర పోషించారు. ఈ నేపథ్యంలో తెలంగాణకు ఈ రోజుతో ప్రత్యేక చారిత్రక సంబంధం ఉంది. 1947 ఆగస్టు 15న దేశానికి స్వాతంత్ర్యం వచ్చినప్పటికీ, నాటి హైదరాబాద్ సంస్థానం నిజాం పాలనలోనే కొనసాగింది. హైదరాబాద్ సంస్థానాన్ని భారత యూనియన్‌లో విలీనం చేసేందుకు కేంద్ర హోంమంత్రిగా ఉన్న సర్దార్ వల్లభాయ్ పటేల్ కీలక నిర్ణయం తీసుకున్నారు. 1948 సెప్టెంబర్‌లో చేపట్టిన 'ఆపరేషన్ పోలో' (పోలీస్ యాక్షన్) అనంతరం హైదరాబాద్ సంస్థానం భారతదేశంలో విలీనమైంది. సెప్టెంబర్ 17 ఈ చారిత్రక పరిణామానికి గుర్తుగా నిలిచింది. హైదరాబాద్‌లోని సర్దార్ వల్లభాయ్ పటేల్ నేషనల్ పోలీస్ అకాడమీ కూడా ఆయన సేవలకు గుర్తింపుగా కొనసాగుతోంది. దేశవ్యాప్తంగా ఐపీఎస్ అధికారులకు ఇక్కడ శిక్షణ అందిస్తున్నారు. జాతీయ ఐక్యతా దినోత్సవం సందర్భంగా తెలంగాణవ్యాప్తంగా ప్రభుత్వ కార్యాలయాలు, పోలీస్ శాఖ, విద్యాసంస్థల్లో ఐక్యతా ప్రతిజ్ఞ, రన్ ఫర్ యూనిటీ వంటి కార్యక్రమాలు నిర్వహిస్తారు. హైదరాబాద్ సంస్థానం భారత యూనియన్‌లో విలీనం కావడంలో పటేల్ పోషించిన పాత్రను స్మరించుకుంటూ జాతీయ సమైక్యత, ఐక్యతా భావనను ప్రజల్లో చాటిచెప్పనున్నారు.



## భారత రాజ్యాంగం ముందు అందరూ సమానులే

**చిగురుమామిడి ఎంపీడీవో రామ్మోహనాచారి**

**హుస్నాబాద్ అక్టోబర్ 30 రవీందర్ ప్రజా తీర్పు**

భారత రాజ్యాంగం ముందు అందరూ సమానులేనని చిగురు మామిడి ఎంపీడీవో రామ్మోహనాచారి అన్నారు. అక్టోబర్ 30 పౌర హక్కుల దినోత్సవం ను పురస్కరించుకొని చిగురుమామిడి మండలంలోని ఉల్లంపల్లి గ్రామములో కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. అంబేద్కర్ కమ్యూనిటీ హాల్ లో గ్రామ సర్పంచ్ అలువాల శంకర్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ రామ్మోహనాచారి మాట్లాడారు. భారత రాజ్యాంగం ఆర్టికల్ 17 ప్రకారం అంటరానితనం అనేది పూర్తిగా నిర్మూలించడం, నిషేదించడం జరిగిందని, సమాజంలో పౌరులు అందరూ సమానమేనని చెప్పారు. స్వేచ్ఛ, సౌభ్రాత్రుత్వంతో అందరూ కలసి మెలసి జీవించాలని, పౌరులు అందరూ చట్టాల పట్ల అవగాహన పెంచుకొని తధనుగుణంగా నడుచుకోవాలని అన్నారు. హోటల్ లో రెండు గ్లాసుల విదానంగాని, ఆలయ ప్రవేశ విషయములో గాని వివక్ష చూపవద్దని అలా ఎవరైనా వివక్ష చూపినట్లయితే చట్ట రీత్యా నేరం అని, అందుకు బాద్యులు అవుతారని పేర్కొన్నారు. గ్రామ సర్పంచ్ మాట్లాడుతూ... ఉల్లంపల్లి గ్రామములో అందరం సోదర భావముతో కలసి మెలసి జీవిస్తున్నామని తమ మధ్య భేధాభిప్రాయాలు లేవని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఆర్ ఐ నాగరాజు, ఉప సర్పంచ్ జితేందర్,వార్డు సభ్యులు, పంచాయతీ కార్యదర్శి, స్కూల్ హెడ్ మాస్టర్, ఎస్సీ హాస్టల్ వార్డెన్, ఆశా వర్కర్, అంబేద్కర్ సంఘం ప్రతినిధులు, గ్రామస్థులు పాల్గొన్నారు.

## రైతు వేదికలో రైతులకు విత్తనాలు పంపిణీ

**హుస్నాబాద్ అక్టోబర్ 30 రవీందర్ ప్రజాతీర్పు**



హుస్నాబాద్ మండల రైతు వేదికలో మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన రైతులకు మొక్కజొన్న, పొద్దు తిరుగుడు విత్తనాల పంపిణీ కార్యక్రమాన్నీ చేపట్టారు. మండల వ్యవసాయ అధికారిణి వేల్పుల పూజ, మున్సిపల్ చైర్మన్ దండి లక్ష్మి, సింగిల్ విండో చైర్మన్ బొలిశెట్టి శివయ్య ఈ పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, మండల పరిధిలోని రైతులకు మొక్కజొన్న మరియు పొద్దు తిరుగుడు విత్తనాల పంపిణీ చేస్తున్నామని తెలిపారు. నేషనల్ మిషన్ ఆన్ ఎడిబుల్ ఆయిల్స్--ఆయిల్ సీడ్స్ పథకం కింద పొద్దు తిరుగుడు విత్తనాలను జాతీయ ఆహార భద్రత మరియు పోషకాహార మిషన్ పథకం కింద మొక్కజొన్న విత్తనాలను సబ్సిడీతో రైతులకు అందిస్తున్నట్లు పేర్కొన్నారు. మండలానికి మొత్తం 4 క్వింటాళ్ల మొక్కజొన్న విత్తనాలు మరియు 1.25 క్వింటాళ్ల పొద్దు తిరుగుడు విత్తనాలు మంజూరైనట్లు తెలిపారు. రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పలు గ్రామాల ప్రజాప్రతినిధులు,రైతులు సంజీవ రెడ్డి,మహేందర్ రెడ్డి, మౌటం నర్సయ్య, మరియు ఏఈఓ లు నాగార్జున, స్వామి, విజయ్, సంగీత లతో పాటు పలువురు రైతులు పాల్గొన్నారు.



## యువత చెడు మార్గంలో పయనించడానికి కారణం అవుతున్న డ్రగ్స్, గంజాయి, మొబైల్ యాప్స్

- ప్రభావాల గురించి పోలీస్ శాఖ అధ్యర్వం లో విద్యార్థులకు న్యాయ విజ్ఞాన సదస్సు

**(కుమారస్వామి ప్రజాతీర్పు జగిత్యాల రూరల్ )అక్టోబర్30**

జగిత్యాల జిల్లా బుగ్గారం మండల కేంద్రంలోని శ్రీ గ్లోబల్ హైస్కూల్‌లో బుగ్గారం పోలీస్ శాఖ ఆధ్వర్యంలో న్యాయ విజ్ఞాన సదస్సు నిర్వహించారు.

ఈ కార్యక్రమానికి మొదటి శ్రేణి న్యాయమూర్తి వై. జానకి ముఖ్య అతిథిగా హాజరై విద్యార్థినీ, విద్యార్థులతో మాట్లాడారు. ఈ సందర్భంగా సమాజంలో మహిళలు, చిన్నారులపై జరుగుతున్న అఘాయిత్యాలను అరికట్టేందుకు అమలులో ఉన్న చట్టాలు, పోక్సో చట్టం, గుడ్ టచ్.బ్యాడ్ టచ్ తదితర అంశాలపై అవగాహన కల్పించారు. అలాగే యువత చెడు మార్గంలో పయనించడానికి కారణమవుతున్న గంజాయి, డ్రగ్స్ వినియోగం, మొబైల్ యాప్స్ వల్ల కలిగే అనర్థాలు, వాటి ప్రభావాల గురించి వివరించి విద్యార్థులకు విలువైన సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో బుగ్గారం ఎస్సై ఎస్. శ్రీకాంత్, పాఠశాల ప్రిన్సిపల్ డాక్టర్ నక్క రాజు, ఉపాధ్యాయులు, ఉపాధ్యాయినులు తదితరులు పాల్గొన్నారు.



## మంథనిలో ఘనంగా శిఖర కలశాకర్షణ పూజలు

**మంథని, అక్టోబర్ 30 (ప్రజాతీర్పు)**

మంథని పట్టణంలోని పురాతన శ్రీ గౌతమేశ్వర ఆలయంలో శుక్రవారం శిఖర కలశాకర్షణ పూజా కార్యక్రమాలను వైభవంగా నిర్వహించారు. ఆలయ చైర్మన్ గుండా రాజు ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో ఉదయం నుంచి అర్చకులు గణపతి పూజ, పుణ్యాహవచనం, వాస్తు పూజ, నవగ్రహ పూజ, హోమం, పూర్ణాహుతి తదితర పూజా కార్యక్రమాలను శాస్త్రోక్తంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా టీపీసీసీ ప్రధాన కార్యదర్శి దుద్దిళ్ల శ్రీను బాబు హాజరై ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. ఆయనతో పాటు మంథని మున్సిపల్ చైర్మన్ ఒడ్నాల శ్రీనివాస్, వైస్ చైర్మన్ ముసుకుల సహేందర్ రెడ్డి, కౌన్సిలర్లు, కాంగ్రెస్ నాయకులు శ్రీరాంబట్ల శీను, దేవాదాయ శాఖ అసిస్టెంట్ కమిషనర్ సుప్రియ, ఆలయ కార్యనిర్వహణాధికారి రాజ్ కుమార్, కాంగ్రెస్ పార్టీ నాయకులు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. పూజా కార్యక్రమాల అనంతరం భక్తులకు తీర్థప్రసాదాలు పంపిణీ చేశారు.

## అనుమతి లేనిదే బోర్లు వేస్తే కఠిన చర్యలు

**(వెగ్గళం రాధాకిషన్ ప్రజాతీర్పు ఇల్లంతకుంట)అక్టోబర్ 30**



ప్రభుత్వ ఆదేశముల మేరకు ఇల్లంతకుంట మండలంను డ్రాట్ (కరువు )మండలముగా డిక్లేర్ చేసారు కనుక మరియు అదేవిధంగా మన రాష్ట్రముకు ఎల్నినో ప్రభావము ఉన్నందున, గ్రామముల యందు ఎలాంటి బోర్ వెల్స్ అనుమతి లేనిది వేయరాదు, వేసినచో వాల్టా చట్టం ప్రకారము క్రిమినల్ చర్యలు తీసుకోబడును అని బోర్ వెల్ యజమానులకు మరియు ప్రజలకు. తహసీల్దార్ రాచకట్ల సురేష్ తెలియజేసారు.

## పోలీస్ స్టేషన్ పనితీరుపై ములుగు ఎస్పీ సమీక్ష..

- రికార్డుల నిర్వహణపై కీలక సూచనలు
- వెంకటాపురం పోలీస్ స్టేషన్‌లో వార్షిక తనిఖీలు.. సిబ్బందికి దిశానిర్దేశం

**ప్రజాతీర్పు, తెలంగాణ స్టేట్ క్రైమ్ బ్యూరో**



ములుగు పోలీస్ స్టేషన్ల పనితీరు, రికార్డుల నిర్వహణ, సిబ్బంది క్రమ శిక్షణతో పాటు ప్రజలకు అందుతున్న సేవల నాణ్యతను మెరుగుపరచడంపై ములుగు జిల్లా పోలీస్ శాఖ దృష్టి సారించింది. ఇందులో భాగంగా జిల్లా ఎస్పీ కేకన్ సుధీర్ రామనాథ్ ఐపీఎస్ శుక్రవారం వెంకటాపురం పోలీస్ స్టేషన్‌ను, సర్కిల్ ఇన్‌స్పెక్టర్ కార్యాలయాన్ని వార్షిక తనిఖీల్లో భాగంగా పరిశీలించారు. తనిఖీల సందర్భంగా పోలీస్ స్టేషన్‌లోని వివిధ రికార్డులు, రిసెప్షన్ కౌంటర్ పనితీరు, సీసీటీఎన్ఎస్ నమోదు వివరాలు, ఈ-సాక్ష్య అమలు పురోగతిని ఎస్పీ సమీక్షించారు. కేసులకు సంబంధించిన రికార్డులను నిబంధనల ప్రకారం క్రమబద్ధంగా నిర్వహించాలని, పెండింగ్‌లో ఉన్న పనులను ఎప్పటికప్పుడు పూర్తి చేయాలని సిబ్బందికి సూచించారు. పోలీస్ స్టేషన్ పరిసరాలు, బెరాక్ ఆఫ్ ఆర్మ్స్, కార్యాలయ గదులు, ఇతర ప్రాంగణాలను పరిశీలించిన ఎస్పీ.. స్టేషన్ ఆవరణలో మరింత పరిశుభ్రత పాటించాలని సూచించారు. రికార్డుల నిర్వహణలో క్రమశిక్షణ, విధుల పట్ల బాధ్యత, ప్రజలకు సేవలందించడంలో నిబద్ధత తప్పనిసరిగా ఉండాలని స్పష్టం చేశారు. పోలీస్ స్టేషన్‌కు వచ్చే ప్రజలకు మెరుగైన సేవలు అందించాలని, ప్రతి ఫిర్యాదుపై బాధ్యతాయుతంగా స్పందించాలని ఎస్పీ సూచించారు. పోలీస్ స్టేషన్ నిర్వహణలో పారదర్శకత, క్రమశిక్షణ, వృత్తి నైపుణ్యాన్ని నిరంతరం పెంపొందించుకోవాలని సిబ్బందికి దిశానిర్దేశం చేశారు. అనంతరం పోలీస్ స్టేషన్ ఆవరణలో మొక్కను నాటారు. ఈ తనిఖీల్లో ఏఎస్పీ ఏటూరునాగారం మనన్ భట్ ఐపీఎస్, వెంకటాపురం సీఐ ముత్యం రమేష్, సీఆర్పీఎఫ్ ఇన్‌స్పెక్టర్ ప్రశాంత్, వెంకటాపురం ఎస్ఐ తిరుపతి, వాజేడు ఎస్ఐ జక్కుల సతీష్, పేరూరు ఎస్ఐ అశోక్, ఎస్ఐ తిరుపతి రెడ్డి, డీసీఆర్‌బీ ఏఎస్ఐ శంకరయ్య, పోలీస్ స్టేషన్ సిబ్బంది పాల్గొన్నారు.



## బోడుప్పల్‌లో అక్రమ షెడ్‌పై అధికారుల నిర్లక్ష్యం.. ఎన్నిసార్లు వార్తలు వచ్చినా స్పందన కరువు!.

- గాయత్రి హిల్స్‌లో జనావాసాల మధ్య భారీ షెడ్ నిర్మాణం
- గత నెలలో కూల్చివేతలు.. మళ్లీ నిర్మాణాలపై అధికారుల పర్యవేక్షణ ఏదీ?
- ఎన్నిసార్లు వార్తలు ప్రచురించినా స్పందన కరువు.. పట్టించుకోని టౌన్ ప్లానింగ్ అధికారులు.
- ప్రజల ఫిర్యాదులు.. మీడియా కథనాలు బేఖాతర్.. అధికారుల తీరుపై విమర్శలు!.

**మేడిపల్లి, అక్టోబర్ 30. (ప్రజాతీర్పు)**

బోడుప్పల్ సర్కిల్ పరిధిలోని గాయత్రి హిల్స్ కాలనీలో జనావాసాల మధ్య నిర్మించిన భారీ షెడ్ వ్యవహారం మరోసారి చర్చనీయాంశంగా మారింది. నివాస ప్రాంతంలో షెడ్ నిర్మాణంపై స్థానికులు అభ్యంతరాలు వ్యక్తం చేయడంతో గత నెల రోజుల క్రితం టౌన్ ప్లానింగ్ అధికారులు కూల్చివేత చర్యలు చేపట్టారు. అయితే అధికారుల చర్యల అనంతరం కూడా సమస్య పూర్తిస్థాయిలో పరిష్కారం కాలేదని స్థానికులు ఆరోపిస్తున్నారు.ఒకవైపు అక్రమ నిర్మాణాలపై చర్యలు తీసుకుంటున్నామని అధికారులు చెబుతున్నప్పటికీ, మరోవైపు కూల్చివేతల తర్వాత మళ్లీ నిర్మాణాలు జరుగుతున్నాయన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి. దీంతో అధికారుల పర్యవేక్షణ తీరుపై అనేక అనుమానాలు వ్యక్తమవుతున్నాయి.ఈ వ్యవహారంపై పలుమార్లు వార్తలు ప్రచురించినప్పటికీ సంబంధిత అధికారుల నుంచి సరైన స్పందన లేకపోవడం స్థానికులను విస్మయానికి గురిచేస్తోంది. మీడియా ద్వారా సమస్యను వెలుగులోకి తీసుకొచ్చినా స్పందించకపోతే ప్రజల సమస్యలకు పరిష్కారం చూపేది ఎవరు? అన్న ప్రశ్నలు ఉత్పన్నమవుతున్నాయి.జనావాసాల మధ్య ఇలాంటి భారీ షెడ్ నిర్మాణాలకు అనుమతులు ఉన్నాయా? ఉంటే ఏ నిబంధనల ప్రకారం అనుమతులు మంజూరు చేశారు? గతంలో కూల్చివేతలు చేపట్టిన అధికారులు ప్రస్తుతం నిర్మాణ పరిస్థితిని ఎందుకు పరిశీలించడం లేదని స్థానికులు ప్రశ్నిస్తున్నారు.ఇప్పటికైనా బోడుప్పల్ టౌన్ ప్లానింగ్ అధికారులు స్పందించాలి. గాయత్రి హిల్స్ షెడ్ వ్యవహారంపై సమగ్ర విచారణ చేపట్టి, నిర్మాణానికి సంబంధించిన అనుమతులను పరిశీలించి, నిబంధనలకు విరుద్ధంగా ఉంటే కఠిన చర్యలు తీసుకోవాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు.ప్రజల ఫిర్యాదులు.. మీడియా కథనాలు.. అయినా అధికారుల్లో చలనం ఎప్పుడు? అన్నదే ఇప్పుడు గాయత్రి హిల్స్ వాసుల ప్రశ్న!.




## పరిశ్రమల అవసరాలకు అనుగుణంగా యువతకు స్కిల్ ట్రైనింగ్ - జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్

**(అనంతుల శ్రీనివాస్ గౌడ్,**

**ప్రజా తీర్పు సూర్యాపేట జిల్లా ప్రతినిధి) అక్టోబర్ 30**

నైపుణ్యాలను గుర్తించి ప్రత్యేక కోర్సుల రూపకల్పన జిల్లాలోని పరిశ్రమల అవసరాలకు అనుగుణంగా నిరుద్యోగ యువతకు నైపుణ్యాభివృద్ధి శిక్షణ ఇచ్చి, ఉపాధి అవకాశాలు కల్పించేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ తెలిపారు. శుక్రవారం జిల్లా కలెక్టరేట్‌లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్‌లో జిల్లా స్కిల్ డెవలప్‌మెంట్ కమిటీ సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. జిల్లాలోని పరిశ్రమలకు అవసరమైన నైపుణ్యాలను సర్వే ద్వారా గుర్తించి, వాటికి అనుగుణంగా ప్రత్యేక శిక్షణ కోర్సులు రూపొందించాలని అధికారులను ఆదేశించారు. ఎన్ఐఈఎల్ఐటి, ఆర్సెట్టి, సిఐటీడీ, టాస్క్ తదితర సంస్థల సమన్వయంతో యువతకు శిక్షణ, ధ్రువీకరణ అందించి ఉద్యోగ అవకాశాలు కల్పించాలన్నారు. స్థానిక పరిశ్రమలతో పాటు రాష్ట్రవ్యాప్తంగా వివిధ రంగాల్లో యువతకు ఉపాధి కల్పించేలా కార్యాచరణ రూపొందించాలని సూచించారు. టాస్క్ సమన్వయంతో జిల్లాలో స్కిల్ డెవలప్‌మెంట్ సెంటర్ ఏర్పాటు పనులు కొనసాగుతున్నాయని తెలిపారు.స్కిల్ డెవలప్మెంట్ కేంద్రం అందుబాటులోకి వస్తే యువతకు విస్తృతంగా నైపుణ్య శిక్షణ తరగతులు నిర్వహించేందుకు అవకాశం ఉంటుందన్నారు. సమావేశంలో డిఆర్వో డి. ప్రేమ్ రాజు, జిల్లా పరిశ్రమల శాఖ జీఎం ఎం.ఎ. భారతి, అసిస్టెంట్ కమిషనర్ ఆఫ్ లేబర్ సత్యనారాయణ రెడ్డి, ఎన్ఐఈఎల్ ఐటి ప్రతినిధి డాక్టర్ లక్ష్మణ్, ఎన్ఎస్డీసి ప్రతినిధి ప్రతాప్ చారి, ఎస్బిఐ ప్రతినిధి వాల్యా నాయక్, సూర్యాపేట పాలిటెక్నిక్ కళాశాల సీనియర్ లెక్చరర్ వజ్రయ్య, హుజూర్‌నగర్ ఐటీఐ ప్రిన్సిపాల్ ఎన్. వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## రూ.45.76 లక్షల కోట్లు ఫట్... ఒక్కరోజే భారీగా కరిగిపోయిన గూగుల్ విలువ



అమెరికా స్టాక్ మార్కెట్లలో టెక్నాలజీ షేర్లు భీకర నష్టాలను చవిచూస్తున్నాయి. గురువారం ఒక్కరోజే గూగుల్ మాతృ సంస్థ అల్ఫాబెట్ షేర్ విలువ నాస్‌డాక్‌లో ఏకంగా 12.6 శాతం పడిపోయింది. దీంతో కంపెనీ మార్కెట్ వాల్యూ మునుపెన్నడూ లేనివిధంగా 482 బిలియన్ డాలర్లు (డాలర్‌తో పోల్చితే ప్రస్తుత రూపాయి మారకం విలువ ప్రకారం దాదాపు రూ.45.76 లక్షల కోట్లు) హరించుకుపోయింది. ఫలితంగా అగ్రరాజ్య ఈక్విటీ మార్కెట్ల చరిత్రలో ఎన్విడియా (సుమారు 600 బిలియన్ డాలర్లు) తర్వాత సింగిల్ సెషన్‌లో ఇంతలా నష్టపోయిన కంపెనీగా అల్ఫాబెట్ రికార్డులకెక్కింది. గతంలో అల్ఫాబెట్ అత్యధికంగా జూలై 23న దాదాపు 275 బిలియన్ డాలర్ల నష్టం పాలైంది. నిజానికి 2008 అంతర్జాతీయ ఆర్థిక సంక్షోభం, కరోనా సమయాల్లోనూ ఏరోజూ కంపెనీ షేర్ వాల్యూ 10 శాతాన్ని మించి పడిపోకపోవడం గమనార్హం.

# డ్రగ్స్ రహిత వరంగల్ లక్ష్యంగా పోలీసుల ప్రత్యేక ఆపరేషన్

- తెల్లవారుజామున పోలీసుల మెరుపు తనిఖీలు.. 107 మందికి డ్రగ్స్ పరీక్షలు
- 29 మందికి పాజిటివ్.. వాహనాలు, ఎలక్ట్రిక్ మోటార్లు స్వాధీనం

**ప్రజాతీర్పు, తెలంగాణ స్టేట్ క్రైమ్ బ్యూరో**



వరంగల్ నగరంలో మాదకద్రవ్యాల వినియోగం, అక్రమ రవాణా, అసాంఘిక కార్యకలాపాల నియంత్రణే లక్ష్యంగా వరంగల్ పోలీస్ కమిషనరేట్ ప్రత్యేక తనిఖీలు నిర్వహించింది. శుక్రవారం తెల్లవారుజామున పోలీస్ కమిషనర్ ఎన్. శ్వేత, ఐపీఎస్, సెంట్రల్ జోన్ డీసీపీ ధార కవిత ఆధ్వర్యంలో పలు ప్రాంతాల్లో ఆకస్మిక తనిఖీలు చేపట్టారు. ఆటోనగర్, కరీమాబాద్, కాశిబుగ్గ, శంభునిపేట, శివనగర్, ఎల్‌బీ నగర్ ప్రాంతాల్లో పోలీసు బృందాలు తనిఖీలు నిర్వహించాయి. రౌడీషీటర్లు, పాత నేరస్థులు, గతంలో డ్రగ్స్ కేసులతో సంబంధం ఉన్నవారు, అనుమానితులు సహా మొత్తం 107 మందికి డ్రగ్స్ పరీక్షలు నిర్వహించారు. వీరిలో 29 మందికి పరీక్షల్లో పాజిటివ్‌గా వచ్చినట్లు పోలీసులు వెల్లడించారు. సంబంధిత వ్యక్తులపై చట్టప్రకారం చర్యలు తీసుకుంటామని తెలిపారు. తనిఖీల్లో సరైన ధ్రువపత్రాలు, నంబర్ ప్లేట్లు లేని 17 ద్విచక్ర వాహనాలు, రెండు కార్లు, మూడు ఎలక్ట్రిక్ మోటార్ పంపులను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. అలాగే మిల్స్ కాలనీ పోలీస్ స్టేషన్ పరిధిలో గ్యాంబ్లింగ్ చట్టం కింద ఒక కేసు నమోదు చేసినట్లు పోలీస్ కమిషనరేట్ వెల్లడించింది. మాదకద్రవ్యాల వినియోగం యువత భవిష్యత్తుతో పాటు సమాజ భద్రతకు ముప్పుగా మారుతోందని పోలీస్ కమిషనర్ ఎన్. శ్వేత పేర్కొన్నారు. డ్రగ్స్ సరఫరా, విక్రయాలు, అక్రమ రవాణాకు పాల్పడే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. వ్యసనానికి గురైన వారికి చికిత్స, కౌన్సెలింగ్ అందించి సాధారణ జీవనంలోకి తీసుకురావడానికి కూడా చర్యలు చేపడుతున్నట్లు తెలిపారు. కమ్యూనిటీ కనెక్ట్ కార్యక్రమంలో భాగంగా స్థానికులతో పోలీసులు మాట్లాడి ఆయా ప్రాంతాల్లో నెలకొన్న సమస్యలు, నేరాలు, అసాంఘిక కార్యకలాపాలపై సమాచారం సేకరించారు. నేరాల నియంత్రణలో సీసీటీవీ కెమెరాల ప్రాధాన్యతను వివరిస్తూ ప్రతి కాలనీలో కమ్యూనిటీ సీసీటీవీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. ఇకపై కూడా ఇలాంటి ఆకస్మిక తనిఖీలు నిరంతరం కొనసాగుతాయని పోలీసులు స్పష్టం చేశారు. డ్రగ్స్ వినియోగం, విక్రయాలు లేదా ఇతర నేరాలకు సంబంధించిన సమాచారం తెలిస్తే డయల్ 100, 112 లేదా సమీప పోలీస్ స్టేషన్‌కు తెలియజేయాలని ప్రజలను కోరారు. సమాచారం అందించిన వారి వివరాలను గోప్యంగా ఉంచుతామని భరోసా ఇచ్చారు. ఈ తనిఖీల్లో సెంట్రల్ జోన్ డీసీపీ ధార కవిత, వరంగల్ ఇన్‌ఛార్జ్ ఏసీపీ నరసింహారావు, మట్టెవాడ, ఇంతేజార్‌గంజ్, మిల్స్ కాలనీ, మడికొండ, ఐటీ కోర్ ఇన్‌స్పెక్టర్లు, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.



## 17 శాతం హెచ్ఆర్ఏ పునరుద్ధరణకు కలెక్టర్‌కు వినతి

- ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపిస్తామని హామీ ఇచ్చిన కలెక్టర్ చిత్రా మిశ్రా

**(జక్కుల శ్రీకాంత్ ప్రజా తీర్పు ప్రతినిధి) అక్టోబర్ 30**

కరీంనగర్ నగరపాలక సంస్థ పరిధికి 8 కిలోమీటర్ల పరిధిలోని గ్రామాల్లో పనిచేస్తున్న ప్రభుత్వ ఉద్యోగులు, ఉపాధ్యాయులకు హెచ్ఆర్ఏను తిరిగి 17 శాతానికి పెంచాలని జిల్లా ఉద్యోగుల జేఏసీ నాయకులు కలెక్టర్ చిత్రా మిశ్రాను కలిసి వినతిపత్రం సమర్పించారు.జేఏసీ చైర్మన్, టీఎన్జీవోస్ జిల్లా అధ్యక్షుడు దారం శ్రీనివాస్ రెడ్డి, కన్వీనర్, టీజీవోస్ జిల్లా అధ్యక్షుడు మడిపల్లి కాళీ చరణ్ గౌడ్ ఆధ్వర్యంలో నాయకులు కలెక్టర్‌ను కలిసి ఉద్యోగులకు జరుగుతున్న ఆర్థిక నష్టాన్ని వివరించారు. గతంలో సర్వే నివేదిక ఆధారంగా 21 గ్రామాలకు హెచ్ఆర్ఏను 11 శాతం నుంచి 17 శాతానికి పెంచుతూ ఉత్తర్వులు జారీ చేసి, 2025 సెప్టెంబర్ 26న గెజిట్ ప్రకటించారని తెలిపారు. అయితే ప్రభుత్వ రాటిఫికేషన్ లేదనే కారణంతో తిరిగి 11 శాతానికి తగ్గించడంతో ఉద్యోగులు నష్టపోతున్నారని పేర్కొన్నారు.గతంలో జారీ చేసిన ఉత్తర్వులు, సర్వే నివేదిక, గెజిట్‌ను పరిగణనలోకి తీసుకొని 17 శాతం హెచ్ఆర్ఏ పునరుద్ధరణకు ప్రభుత్వానికి అవసరమైన ప్రతిపాదనలు పంపించాలని కోరారు. దీనిపై కలెక్టర్ సానుకూలంగా స్పందించి ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపిస్తామని, ఉద్యోగులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని హామీ ఇచ్చినట్లు జేఏసీ నాయకులు తెలిపారు.ఈ కార్యక్రమంలో టీఎన్జీవోస్ కోశాధికారి ముప్పిడి కిరణ్ కుమార్ రెడ్డి, రాష్ట్ర నాయకులు సర్దార్ హర్మేందర్ సింగ్, గూడ ప్రభాకర్ రెడ్డి, మారుపాక రాజేష్ భరద్వాజ్, ఇరుమల్ల శారద, సునీత, కోట రామస్వామి, ముస్కు తిరుపతి రెడ్డి, వేముల లక్ష్మీనారాయణ, పిన్నింటి తిరుపతిరావు, కోట శ్యాంకుమార్, పాలాడి లక్ష్మణరావు, అన్నమనేని తిరుపతిరావు, జారతి నర్సయ్య, చకినాల రామ్మోహన్, గంప చంద్రశేఖర్ నాయక్ తదితర ఉద్యోగ సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.

## గర్జించిన రిలయన్స్.. రెండో త్రైమాసికంలో రూ.29,550 కోట్లు

చమురు నుంచి టెలికాం వరకు సేవలు అందిస్తున్న రిలయన్స్ ఇండస్ట్రీస్ రికార్డుస్థాయి లాభాలను ఆర్జించింది. ప్రస్తుత ఆర్థిక సంవత్సరం రెండో త్రైమాసికానికిగాను సంస్థ రూ.29,550 కోట్ల నికర లాభాన్ని గడించింది. అంతక్రితం ఏడాది ఇదే త్రైమాసికంలో ఆర్జించిన రూ.22,092 కోట్లతో పోలిస్తే 33.8 శాతం వృద్ధిని కనబరిచింది. రిఫైనింగ్ మార్జిన్లు అధికంగా ఉండటం, డిజిటల్ బిజినెస్ అంచనాలకుమించి రాణించడంతో సంస్థ రికార్డు స్థాయి లాభాలను ఆర్జించినట్లు వెల్లడించింది. ప్రతి షేరుకూ రూ.18.88 ఆర్జించినట్లు అయింది. క్రితం ఏడాది ఇది రూ.13.42గా నమోదైనట్లు బీఎస్ఈకి సమాచారం అందించింది. తొలి త్రైమాసికంలో నమోదైన రూ.20,946 కోట్ల లాభంతో పోలిస్తే కూడా రెండంకెల వృద్ధి నమోదైంది. సమీక్షాకాలంలో కంపెనీ ఆదాయం ఏడాది ప్రాతిపదికన 28 శాతం ఎగబాకి రూ.3,62,269 కోట్లకు చేరుకున్నది.

## ఏడుపాయల చెక్‌డ్యాంలో మునిగి యువకుడి మృతి

**పాపన్నపేట /మెదక్, అక్టోబర్ 30,(ప్రజా తీర్పు ప్రతినిధి ):**



ప్రమాదవశాత్తూ నీట మునిగి ఓ యువకుడు మృతిచెందిన చెందిన సంఘటన ఏడుపాయల చెక్ డ్యాంలో శుక్రవారం చోటు చేసుకుంది.ఎస్సై శ్రీనివాస్ గౌడ్ కథనం ప్రకారం వివరాలు...పాపన్నపేట గ్రామానికి చెందిన ఆకుల క్రిష్ణ(30) కూలీ పనులు చేస్తూ జీవితం గడుపుతున్నాడు.గురువారం రాత్రి సమయంలో ఏడుపాయల వద్ద ఉన్న తన తల్లి అంజమ్మ వద్దకు వెళ్లాడు.శుక్రవారం ఉదయం స్నానం చేసేందుకు ఏడుపాయల చెక్ డ్యాం వద్దకు వెళ్లి చెక్ డ్యాంలో స్నానం చేస్తుండగా ప్రమాదవశాత్తూ నీటిలో మునిగి గల్లంతయ్యాడు.అక్కడే ఉన్న స్థానికులు గమనించి కుటుంబీకులకు, పోలీసులకు సమాచారం అందించగా వారు అక్కడికి చేరుకుని గజ ఈతగాళ్ల సాయంతో గాలించింగ క్రిష్ణ మృతదేహం లభ్యమైంది.మృతదేహాన్ని వెలికి తీసి పోస్టుమార్టం నిమిత్తం మెదక్ జిల్లా ఆస్పత్రికి తరలించి మృతుడి తల్లి అంజమ్మ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్సై పేర్కొన్నారు.



## వేములవాడ రాజన్న ఆలయ అభివృద్ధి, కార్తీక మాస ఏర్పాట్లపై హైదరాబాద్‌లో ఉన్నత స్థాయి సమీక్ష

**(నారు కట్ల మధు ప్రజా తీర్పు రాజన్న సిరిసిల్ల జిల్లా) అక్టోబర్ 30**

ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవస్థానం అభివృద్ధి పనులు మరియు రాబోయే కార్తీక మాసంలో భక్తులకు కల్పించాల్సిన మెరుగైన వసతులపై హైదరాబాద్‌లోని క్యాంప్ కార్యాలయంలో శుక్రవారం ఉన్నత స్థాయి సమీక్షా సమావేశం నిర్వహించారు. ?తెలంగాణ దేవాదాయ ధర్మాదాయ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ ఐ.ఏ.ఎస్. శ్రీమతి శైలజ రామ్ అయ్యర్ గారు, దేవాదాయ ధర్మాదాయ కమిషనర్ ఐ.ఏ.ఎస్. శ్రీ హనుమంతరావు గారు , దేవాదాయ ధర్మాదాయ ధార్మిక అడ్వైజర్ శ్రీ గోవింద హరి గారు,ఈ సమావేశానికి అధ్యక్షత వహించారు. రాజన్న ఆలయానికి అనుబంధాలయమైన శ్రీ భీమేశ్వరాలయంలో రాబోయే కార్తీక మాస దీపోత్సవాలు, పూజల నిమిత్తం భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా తీసుకోవాల్సిన ముందస్తు ఏర్పాట్లపై సుదీర్ఘంగా చర్చించారు. కార్తీక మాసంలో భక్తుల రద్దీని దృష్టిలో ఉంచుకుని క్యూలైన్లు, తాగునీరు, పారిశుద్ధ్యం, మరియు ప్రత్యేక దర్శనాల ఏర్పాట్లపై అధికారులకు దిశానిర్దేశం చేశారు. ఈ సమావేశంలో ఆలయ ఈవో శ్రీమతి ఎల్. రమాదేవి పాల్గొని, అధికారులకు స్వామివారి ప్రసాదాన్ని అందజేశారు. అలాగే, ఈ సమీక్షలో ఆర్ అండ్ బి (=డీ) చీఫ్ ఇంజనీర్ (జజు), కాంట్రాక్టర్లు, ఆర్కిటెక్టులు మరియు సంబంధిత శాఖల ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

# రోడ్డు ప్రమాదాల నివారణకు , మత్తు పదార్థాల నియంత్రణకు పటిష్ట చర్యలు చేపట్టాలి: అదనపు కలెక్టర్ నగేష్

**మెదక్, అక్టోబర్ 30, (ప్రజా తీర్పు ప్రతినిధి):**



జిల్లాలో రోడ్డు ప్రమాదాల నివారణకు , మత్తు పదార్థాల నియంత్రణకు పటిష్టమైన చర్యలు చేపట్టాలని, ప్రమాదాలు ఎక్కువగా జరిగే ప్రాంతాల్లో అవసరమైన సదుపాయాలు కల్పించి ప్రమాదాల సంఖ్యను తగ్గించాలని జిల్లా అదనపు కలెక్టర్ సంబంధిత అధికారులను ఆదేశించారు. శుక్రవారం జిల్లా కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాలులో నిర్వహించిన రోడ్ సేఫ్టీ కమిటీ, మత్తు పదార్థాల నియంత్రణ సమావేశంలో జిల్లాలో రోడ్డు ప్రమాదాల నివారణకు తీసుకోవాల్సిన చర్యలపై, మత్తు పదార్థాలు నియంత్రణపై కలెక్టర్ సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. జిల్లాలో మత్తు పదార్థాలు నియంత్రించి, యువత మత్తుకు బానిస కాకుండా చూడాలని, బ్లాక్ స్పాట్లను గుర్తించాలని ఆయా ప్రాంతాల్లో ప్రమాదాలకు గల కారణాలను క్షేత్రస్థాయిలో విశ్లేషించి, ప్రమాదాల నివారణకు అవసరమైన చర్యలతో సమగ్ర యాక్షన్ ప్లాన్ రూపొందించి నివేదికలు సమర్పించాలని అధికారులను ఆదేశించారు. రహదారులపై భారీ వాహనాల పార్కింగ్‌ను నియంత్రించాలి అదనపు ఎస్పీ విక్రాంత్ కుమార్ సింగ్ మాట్లాడుతూ..భారీ వాహనాలను రహదారులపై పార్కింగ్ చేయడం వల్ల ట్రాఫిక్‌కు అంతరాయం ఏర్పడుతుందని పేర్కొన్నారు. ఈ సమస్యను పరిష్కరించేందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని, రహదారులపై వాహనాల రాకపోకలకు ఎలాంటి ఆటంకాలు కలగకుండా చూడాలని సూచించారు. రోడ్డు భద్రతా నిబంధనల అమలుపై సంబంధిత శాఖల అధికారులు నిరంతరం పర్యవేక్షణ చేపట్టాలని, గుర్తించిన బ్లాక్ స్పాట్ల వద్ద ప్రమాదాల నివారణకు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. సమావేశంలో జెడ్పీ సీఈవో ఎల్లయ్య, జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి శ్రీనివాస్ రావు,సంబధిత ఏ సి పి లు,ట్రాఫిక్ అధికారులు,మున్సిపల్ ఇంజనీరింగ్ అధికారు, తదితర రోడ్ భద్రత కమిటీ సభ్యులు సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

Edited Printed Published and Owned by SOYINENI MAHESH, **RNI Reg no. APTEL/2001/5268** printed at m/s Ganesh Printers Ramantapur Hyderabad, Published at m/s Bavani Publication Trust Plot No C-1/2c idl Uppal hydrabad-500039 Chieff Editor : S.Mahesh, 94946 59622, office : 8309979541, Admn office: 1-7-334 2nd floor Musherabad Hydrabad -500020